# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 11, మార్చి 2024 | 16 పేజీలు


## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి




మంత్రి పొన్నం ప్రభాకర్

2లో...

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ అధ్యక్షతలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



## ముదురుతున్న ఎండలు

# ఎండుతున్న పంటలు

2 లో..

- అడుగంటిన భూగర్భ జలాలు
- నీరందక నెర్రెలు వారుతున్న పొలాలు
- వరి, మొక్కజొన్న సాగు చేసిన రైతులు పరిస్థితి అగమ్యగోచరం
- చుక్క నీరులేని మానేరు, హుసేనియా వాగు, ఎస్సారెస్పీ కెనాల్
- మే నెలను జ్ఞాపకం చేస్తున్న ఎండలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : ఇంకా వేసవి మొదలు కాక ముందే ఎండలు క్రమంగా ముదురుతున్నాయి. చివరి ఆయకట్టు ప్రాంతమైన కాల్వశ్రీరాంపూర్, మండలంలో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. ఎక్కువ శాతం బోరుబావులు,వాగులు,కెనాల్ కింద ఆధారపడి పంటలను సాగు చేయగా, సరిగ్గా నీరందించలేకపోవడంతో వరి చేలు ఎండుముఖం పడుతున్నాయి. ఆరుగాలం శ్రమంతా వృథా అవ్వడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన

# హామీలు నెరవేర్చాలి



## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

గంభీరావుపేట, ప్రభాతవార్త: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హెచ్చరించారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి బిఆర్ఎస్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు 420 దొంగ హామీలతో కళ్ళబొల్లి మాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.

2లో...

## పార్లమెంటు ఎన్నికలను

# ప్రశాంతంగా నిర్వహించాలి



రామగుండం సీపీ శ్రీనివాస్‌లు

16లో...

మంథని - ప్రభాతవార్త: నేరాలను అదుపు చేయటానికి పోలీసుశాఖ ప్రత్యేక చర్యలను చేపట్టుతుందన్నారు.

## 80 రోజుల్లోనే 10వేల కోట్ల అప్పులు చేసిన

# కాంగ్రెస్ సర్కార్

- ఐదు ఏళ్ళదాకా ఫస్ట్ తారీఖునే అకౌంట్‌లో డబ్బులు వేస్తామని రాసివ్వండి
- ప్రజాహిత యాత్రలో బండి సంజయ్ సవాల్



మల్యాల, ప్రభాత వార్త: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలిపిన ఆరు గ్యారంటీ పథకాలను పూర్తిస్థాయిలో వెంటనే అమలు చేయాలని, దానికి సంబంధించిన పూర్తి బడ్జెట్ జీవోలను కూడా విడుదల చేయాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రజాహిత యాత్రలో భాగంగా మల్యాల మండలంలో ఆదివారం ఆయన తాటిపల్లి, తక్కలపల్లి, లంబాడి పల్లి, మద్దుట్ల, పోతారం గ్రామాలలో యాత్రలో పాల్గొన్నారు.

2 లో..

# ముదురుతున్న ఎండలు ఎండుతున్న పంటలు

మొదటి పేజి తురువాయి..

**యాసంగి ఆశలపై దెబ్బ :** వానాకాలం సీజన్‌లో భారీ వర్షాలతో చెరువులు, కుంటలు నిండి పొంగిపొర్లాయి. అతివృష్టితో కొన్ని ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లి చేతికి రాకుండా నేలపాలైంది. చెరువులు, కుంటలను జలకళను సంతరించుకోవడంతో రైతులు యాసంగిపై ఆశలు పెంచుకున్నారు. వరి సాగువైపు మొగ్గు చూపారు. అయితే ఫిబ్రవరి మొదటివారం నుంచే ఎండలు తీవ్రరూపం దాల్చడంతో వ్యవసాయ బావుల్లో నీరు అడుగంటిపోతున్నాయి. బోర్లలో నీరు ఇంకిపోతున్నది. దీంతో వరికి సరిపడా నీరందించలేక రైతులు అల్లాడుతున్నారు. పంటను దక్కించుకోవాలన్న తపనతో కొందరు వ్యవసాయ బావుల్లో పూడికతీతను చేపట్టారు. వాగుల్లో మరికొందరు అప్పు చేసి బోర్లు వేయిస్తున్నారు. ఎస్సారెస్పీ కెనాల్‌లో ప్రాజెక్టుల ద్వారా వచ్చే చుక్కనీరు రాకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. మండలంలోని హుస్సేన్‌మియా వాగును నమ్ముకొని పెగడపల్లి, కూనారం, కాల్వశ్రీరాంపూర్, పెద్దరాతుపల్లి, చిన్నరాతుపల్లి రైతులు, వరి వేశారు. చేతికంద సమయానికి నీరు



రాకపోవడంతో రైతులు నీటి కోసం ఎదురుచూస్తున్నారు. మొక్కజొన్న పంటలుపై చివరి దశకు చేరుకోవడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరో 15 రోజులు పంట పొలాలకు నీరు అందించేలా చూడాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన

# హామీలు నెరవేర్చాలి

మొదటి పేజి తురువాయి..



92 రోజుల వారి పాలనలో ఎవ్వరిని కదిలించిన కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేశామా అన్న భావన వ్యక్తంచేస్తున్నారని ఎద్దేవ చేశారు. తొమ్మిది ఏళ్ల బీఆర్ఎస్ హాయంలో ఏ ఒక్క రోజు నిమిషం కరంట్‌కు అంతరాయం కల్గలేదని, రైతుల పంటలు ఎండిపోలేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు నీళ్లు ఇవ్వలేని దుస్థితికి చేరుకుందని ఆరోపించారు. మేడిగడ్డలో ఏదో రెండు పిల్లర్లు కుంగిపోతే కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని అదే కెసిఆర్ ఉంటే దేశంలోని నిపుణులను అందరిని రప్పించి అక్కడ కుర్చేసుకుని రిపేరు చేయించేవారన్నారు. మాటకు ముందు ప్రభుత్వాన్ని పడగొడుతారు అంటు ముఖ్యమంత్రి స్థాయికి తగని భాషలో మాట్లాడుతున్నారని ప్రభుత్వాన్ని పడుగొడుతాయని బీఆర్ఎస్ పార్టీ వారు ఎవ్వరు మాట్లాడడంలేదని, ముఖ్యమంత్రిని దించేందకు పక్కన ఉన్న ఖమ్మం, నలగొండ నాయకులే చాలన్నారు. ముఖ్యమంత్రికి చిత్తశద్ధి, నిజాయితి ఉంటే మార్చి 16లోపు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేని పక్షంలో ఆ తర్వాత పార్టీని ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో తప్పిదారి కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే బిజెపికి ఓటువేసినట్లేనని పార్లమెంట్ ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిజెపి పార్టీలోకి చేరడం ఖాయమన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ ఒక వైపు విమర్శిస్తుంటే మరోవైపు రాష్ట్రంలోని ముఖ్యమంత్రి మోదీని విమర్శించకపోవడమే అందుకు నిదర్శనమన్నారు. ఐదు ఏళ్లలో ఎంపీగా బండి సంజయ్ నియోజకవర్గంలో ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌కు ముందు ఐదేళ్లు కరీంనగర్ ఎంపిగా వినోద్‌కుమార్ చేసిన అభివృద్ధి, ఈ ఐదేళ్లలో బండి సంజయ్ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్దమాని ప్రశ్నించారు. మతాల పేరిట చిచ్చు పెట్టి బిజెపి హిందూ దేవుళ్ళ పేరుతో ఓట్ల రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జరిగిన అభివృద్ధిని అందుబాటులో ఉండి సేవలందించడానికి మళ్లీ మన ముందుకు వస్తున్న వినోద్‌కుమార్‌కు ఓట్లు వేసుకుని గెలిపించుకోవాలన్నారు. అందుకు ప్రతి కార్యకర్త భారి మెజార్టీ వచ్చే దిశగా కృషి చేయాలన్నారు. 12వ తేదిన కరీంనగర్‌లో తలపెట్టిన కథన బేరికి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోగ ఆగయ్య, నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండఅరుణ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, రాష్ట్ర నాయకులు సంకెపల్లి సుమలతశర్మ, సుధాకర్‌శర్మ, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అహ్మద్, మండల, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, పెద్దవేణి వెంకటి, నాయకులు లింగన్నగారి దయాకర్‌రావు, కొమిరిశెట్టి లక్ష్మణ్, నాగరాజుగౌడ్, గడ్డమీది శ్రీకాంత్‌రెడ్డి, లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, రాజరాం, జంగంపల్లి శేఖర్‌గౌడ్, గంద్యాడపు రాజు, చేరాల వెంకటస్వామిగౌడ్, పిట్ట శ్రీమతి, సుతారి సంపూర్ణలతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 80 రోజుల్లోనే 10వేల కోట్ల అప్పులు చేసిన కాంగ్రెస్ సర్కార్

మొదటి పేజి తురువాయి..



ఎన్నికలకు ముందు ప్రకటించిన 6గ్యారంటీలను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు 2500 పెన్షన్ అకౌంట్ లో వేస్తామని కోటి మందికి ఇంత వరకు వేయలేదని, రైతుబంధు సాయం 15000 ఇస్తామని ఇవ్వలేదని, రైతులతో పాటు కౌలు రైతులకు రైతుబంధు అమలు చేస్తామని, బోనస్ ఇస్తామని చెప్పి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. సొంత ఇల్లు ఉండి జాగా లేని వారికి సైతం 5 లక్షల సాయం అందిస్తామని 20 లక్షల మంది పైగా రాష్ట్రంలో ఉన్నారని చెప్పిన కాంగ్రెస్ ఇంత వరకు ఏ ఒక్కరికి లబ్ధి చేకూర్చలేదన్నారు. ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ఎల్లుండి జరిగే మంత్రి వర్గ సమావేశంలో చిత్తశుద్ధి ఉంటే దానికి సంబంధించిన బడ్జెట్ జీవోను వెంటనే జారీ చేయాలని అన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రతినెల 1వ తేదినే జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెబుతుందని, అసలు జీతాలు ఇవ్వడానికి ఖజానాలో రూపాయి లేదని, 80 రోజుల పాలనలో పదివేల కోట్ల అప్పులు చేశారని ఆయన విమర్శించారు. ప్రతి నెల మొదటి తేదినే ప్రభుత్వంకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేనే లేదని, 1వ తేదినే మహిళలకు పెన్షన్లు ఉద్యోగులకు జీతాలు, రెండు లక్షల రుణమాఫీ, పెంచిన రైతుబంధు లబ్ధిదారుల అకౌంట్‌లో వేస్తామని



రాసివ్వాలని బండి సంజయ్ సవాల్ చేశారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్, కరెంటు ఫ్రీ లో కొందరికి లబ్ది కలిగించి అన్ని చేస్తున్నామని గొప్పలు చెప్పి ఎన్నికలు లబ్ది పొందడానికి కుట్ర పన్నుతుందన్నారు. అంతేగాక వచ్చే పార్లమెంట్ ఎన్నికలు వరకు మాత్రమే ఈ పథకాలు వస్తాయని ఆ తర్వాత దేవుడు ఎరుగని ఆయన విమర్శించాడు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో కూడా ఇదే విధంగా చేసి అక్కడ ప్రజలను వంచించిందని, కాంగ్రెస్ అంటేనే మోసం అని విమర్శించారు. కేసీఆర్ పని అయిపోయిందని, బిఆర్ఎస్ పార్టీ లేనేలేదని, తాను ఎంపిగా నియోజకవర్గ పరిధిలో చేపట్టిన పనులను ఆయన ఈ సందర్భంగా వివరించారు. కరోనా సమయంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు కంటికి కనపడకుండా పోయాయని, బిజెపి శ్రేణులు ప్రజల కోసం పాటుపడ్డారని, ప్రధాని మోడీ కరోనా వ్యాక్సిన్ ను ఉచితంగా అందజేసి ఇతర దేశాలకు సైతం ఆదర్శంగా నిలిచాడని అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజలు సుబిక్షంగా ఉంటారని, ప్రజలను మోసగించే కాంగ్రెస్, బిఆర్ఎస్ లను నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు, ఉపాధ్యక్షులు బింగి వేణు, నాయకులు శ్రావణ్, మల్లేశంతో పాటు నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, నాకు మా గౌడ సంఘంతో పాటు పద్మశాలి సంఘం ఆడపడుచులు అంటే కూడా చాలా గౌరవం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడపడుచులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ బస్సులో ఉచిత ప్రయాణాలు కూడా మహిళలు అందించడం జరిగిందని, ఇకముందు కూడా మహిళ కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడతామని తెలిపారు. చేనేత కార్మికుల ఐక్యత కోసం నేనెప్పుడూ ముందుంటానని మీకు ఎలాంటి సమస్య వచ్చినా దగ్గరికి రావచ్చుని ఆయన అన్నారు. పద్మశాలి సంఘానికి గతంలో ఎంపీగా ఉన్నప్పుడు తాను ఎంతో కృషి చేశానని, ఇకముందు కూడా మంత్రిగా నా బాధ్యతలను నిర్వహిస్తూ పద్మశాలి సంఘాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు. మహిళా దినోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా తెలంగాణ చేనేత కార్మికుల సమస్య పట్ల చిత్తశుద్ధితో ఉన్నారని, మీ సమస్యలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం మంత్రి మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక కార్యనిర్వాహణాధికారి కోటిపల్లి సదానందం, కోశాధికారి చిలువేరు గణేష్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, జడల చిరంజీవి, భాస్కర్, రావిరాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మంచి కట్ల కోటేశ్వర్, మహిళా నాయకురాలు గుడా లావణ్య, చిందం సునీత, పోచం సునీత, కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, అందే జ్యోతి కృష్ణవేణి, బుర్ర మల్లేశం, స్వర్గం మల్లేశం, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# భారత దేశ కీర్తి,ప్రతిష్టలకు కారణం

**వాల్మీకి ఆవాసానికి అన్ని విధాల సహాయ సహకారాలు**
**గతంలో కేటాయించిన రూ.5 లక్షలతో పాటు**
**మరో 10 లక్షల నిధులు కేటాయింపు**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**




జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : పంచ దేశాలలో భారతదేశ గుర్తింపు కీర్తి ప్రతిష్టకు కారణం మనం ఆచరించే సంస్కృతి సాంప్రదాయాలేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు.సేవా భారతి ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా జగిత్యాల పట్టణంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస విద్యాలయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని,ఏ దేశం వెళ్లినప్పటికీ మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను మరవకుండా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్న విధంగా ఉండాలని సూచించారు.భారతీయ సంస్కృతి అంటే లౌకిక వాదానికి పుట్టినిల్లు అని తెలిపారు.భారతదేశ కీర్తి ప్రతిష్టలు మనం ఆచరించే సంస్కృతి సాంప్రదాయాల్లోనే ఉన్నాయని తెలిపారు.భారతదేశ కీర్తి ప్రతిష్టలు మనం ఆచరించే సంస్కృతి సాంప్రదాయాల్లోనే ఉన్నాయని తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయుల ప్రాణత్యాగం చేశారని,ఆ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగింపజేసేలా ఇలాంటి ఆవాస విద్యాలయాలు కృషి చేయడం అభినందనీయమన్నారు.సుధీర్ఘ ప్రజా జీవితం గడిపిన తాను విద్యార్థి దశలో కాంగ్రెస్‌పార్టీ ఆలోచన విధానాలను విభేదించేవాడినని తెలిపారు.ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా కూడా పనిచేశానని చెప్పుకొచ్చారు.దేశాన్ని ఒక్కటిగా ఉంచడం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయని ఇందిరాగాంధీ అంటే తనకు అభిమానం ఏర్పడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వివరించారు.ఎన్నో పార్టీలను తన రాజకీయ జీవితంలో చూశానని తాను ఏ పార్టీలో కొనసాగినప్పటికీ ప్రజాసేవయే ప్రధానంగా పనిచేస్తున్నానని తెలిపారు.పార్టీలకతీతంగా ప్రజా సేవ చేయడం తన బాధ్యతగా అభివర్ణించారు.ప్రజా ప్రతినిధులు కుల సంఘాలను ఆకర్షించడం కోసం తన నిధులను కేటాయించడం సర్వసాధారణ మైనదేనని అయితే కుల,మతాలకతీతంగా విద్యార్థులను తీర్చిదిద్దే ఇలాంటి సేవా కార్యక్రమాలకు నిధులు కేటాయించడం ఆనందదాయకంగా ఉంటుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగడమే కాకుండా భవిష్యత్తులో భారతదేశాన్ని అగ్రరాజ్యంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గిరి నాగభూషణం,ఆవాస భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ భీమనాతిని శంకర్,ఆవాస అధ్యక్ష,కార్యదర్శులు జిడిగే పురుషోత్తం,నందెల్లి మదన్‌మోహన్‌రావు, మల్లారెడ్డి,శ్రీనివాస్,టివీ సూర్యం, అశోకరావు, సంపూర్ణ చారి,కైలాసం,డాక్టర్ దనుంజయ, లక్ష్మీనారాయణ, మల్లేశం,సుబ్రహ్మణ్యం,సిపెల్లి రవీందర్, నరేందర్‌రావు,రాజశేఖర్,సురేష్‌తో పాటు ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## నాగార్జున పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నూతనకల్,10మార్చి,ప్రభాతవార్త: నాగార్జున ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యాసంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఉపాధ్యాయులకు జీవితాంతం రుణపడి ఉంటామని పూర్వ విద్యార్థులు తెలియజేస్తూ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర స్మృతులను పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బైరెడ్డి వెంకటరెడ్డి, పెద్దింటి ప్రశాంత్,తీగల శ్రీలత, బద్దం సరిత,మైపాల్‌రెడ్డి,సంతోష్, నాగరాజు, కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్, ఉపాధ్యాయులు సాబాది వెంకట్‌రెడ్డి,శ్యాంబాబు,యాదగిరి, ఉపేందర్, మల్లేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పెన్‌పహాడ్,10మార్చి,ప్రభాతవార్త : మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యాసంవత్సరంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది.పూర్వ విద్యార్థులు దాదాపు 22 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులు,జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుని సంతోషంగా గడిపారు.ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి వివిధ స్థాయిలో అత్యున్నత స్థానాలలో స్థిరపడ్డారు. ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించి శాలువాలు, పూలదండలతో సన్మానించి,మెమొంటోలు అందించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ 22 సంవత్సరాల తరువాత తమను గుర్తు పెట్టుకుని ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పూర్ణచారి, భిక్షం, నర్సారాజు,నారాయణ,మామిడి అంజయ్య,ద ంతాల శ్రీనివాస్, షరీఫ్,శ్రీనివాస్,పూర్వ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగుల వితరణ

నూతనకల్,10మార్చి,ప్రభాతవార్త: మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బస్‌స్టాండ్ పరిసర ప్రాంతంలోని వీధి చిరు వ్యాపారులకు ఎండనుండి రక్షణ కల్పించేందుకు ఆదివారం గొడుగులను అందజేశారు.ఈ సందర్భంగా చేపలు అమ్ముకునేవారు ఇద్దరికి, తాళాలు రిపేర్ చేసేవారు,కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ షేక్ నాగుల్ మీరా, కార్యదర్శి లయన్ ఏలేటి నారాయణరెడ్డి, కోశాధికారి లయన్ బందు కృష్ణయ్య,ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్ లయన్ సాబాది వెంకట్‌రెడ్డి, ల డినడ, లయన్ షేక్ యాకూబ్ అలీ, లయన్ గిలకత్తుల రామస్వామి,చురికంటి చంద్రారెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలు ప్రారంభం

పెన్‌పహాడ్,10మార్చి,ప్రభాతవార్త : మండల పరిధిలోని నాగులపహాడ్ త్రికోటేశ్వరాలయం వద్ద నిర్వహిస్తున్న మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలను ఉత్సవ కమిటి చైర్మన్ శంకరమద్ది సుధీర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు స్నేహభావాలతో పాల్గొని క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు స్నేహభావాలతో పాల్గొని క్రీడానైపుణ్యం చూపాలని కోరారు.ఈ క్రీడలకు 15టీములు హాజరు కావడం విశేషమని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి వైస్ చైర్మన్ ఒగ్గు దేవయ్య,కమిటి సభ్యులు నిరంజన్‌రెడ్డి, శ్రవణ్‌రెడ్డి, జానకి రాములు, శ్రీనివాసు,ం ారెడ్డి,దామో దర్‌రెడ్డి, పిఈటిలు,శ్రీని ాస్,మైసయ్య,మ ల్బూ ర్,త ిదితరులు పాల్గొన్నారు.



## హైకోర్ట్ ఏజిపి లచ్చిమల్ల సందీప్‌కు సన్మానం



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 10 ప్రభాతవార్త: హుజూర్‌నగర్ పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన లచ్చిమల్ల నాగేశ్వరరావు విజయకుమారిల పెద్ద కుమారుడు లచ్చిమల్ల సందీప్ హైకోర్ట్ ఏజిపిగా నియమించబడినందుకు తిలక్‌నగర్ మాల మహానాడు యూత్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సందీప్ భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లపూడి శ్రీనాథ్, చంటి, సూర్యాపేట జిల్లా మాలమహానాడు నాయకులు మామిడి వసంత, జడ సుధాకర్, మామిడి అశోక్, కొల్లపూడి శ్యామ్, లచ్చిమల్ల హరీష్, కొల్లపూడి అరుణామణి, దగ్గుపాటి సబిత, దగ్గుపాటి కవిత, కొల్లపూడి చందు, విజయకుమారి, అబ్రహాం, వెంకటేష్, దగ్గుపాటి బాబూరావు, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా జైకృష్ణ

తిప్పురారం,10మార్చి,ప్రభాతవార్త: త్రిపురారం మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా జైకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి ఆదివారం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపి,స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. అనంతరం జైకృష్ణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్‌యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగ రా జు,ఎంపిపి అనుముల పాం డవ ర్మ ,జెడ్పీటిసి ధనావ త్‌భా రతి,మండల కా ంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చి ారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపా రు.ఆయనను మండలి యు వజన కాంగ్రెస్ అధ్యక్షులు పిబి రవి,యువజన కాంగ్రెస్ నియో జకవర్గ నాయకులు కసిరెడ్డి నరేష్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుముల శీను, తదితరులు అభినందించారు.



# భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

రాయికల్, ప్రభాతవార్త

భాషా పండితులకు పదోన్నతులు కల్పించి సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు కల్పించాలని జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామియాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి మెనిఫెస్టో ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిలు అన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. భాషా పండితుల ఆత్మీయ సమ్మేళనం నూతన ప్రభుత్వానికి అభినందన సభ కార్యక్రమాన్ని భాషా పండితుల పక్షాన హైదరాబాద్ గాంధీభవన్ ప్రకాశం హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని, సుమారుగా గత ముప్పై సంవత్సరాలుగా భాషా పండితులు సమాన పనికి సమాన వేతనం, సమాన గౌరవం లభించక వెట్టిచాకిరి శ్రమదోపిడికి గురౌతున్నార న్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి భాషా పండితుల పదోన్నతులు, టెట్ మినహాయింపు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హర్ష వర్ధన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా పక్షాన కార్యదర్శి స్వామియాదవ్ హర్షవర్ధన్, యండి అబ్దుల్లాలకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి క్రాంతి కృష్ణ, సభా నిర్వాహకులు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు వివేక్ భవాని, మెద్చల్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కనకయ్య, విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీరాజరాజేశ్వర నాగాలయ రథోత్సవం

రాయికల్, ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట్ గ్రామంలోని శ్రీరాజరాజేశ్వర నాగాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న మహాశివరాత్రి వేడుకలు నేటితో ముగిశాయి. ఆలయ ఆవరణలో రథాన్ని అందంగా ముస్తాబు చేసి, ఉత్సవ మూర్తులను రథంపై అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రాహ్మణోత్తముల వేదమంత్రాల ఉచ్ఛరణ సాక్షిగా ఢమరకునాథం, శివశక్తుల పూనకాల నడుమ నియమ నిష్టలతో రథాన్ని తాళ్లతో లాగాగా ఆలయం చుట్టూ రథోత్సవ వేడుక కనుల పండగగా జరిగింది.



వేలాదిమంది భక్తులు స్వామివారి రథం చుట్టూ చేరి ఓం నమశ్శివాయ అనే నినాదాలతో ఆలయ ప్రాంగణం దద్దరిల్లింది. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై అజయ్ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విక్రమ్‌గౌడ్, చైర్మెన్ దానవేని రాము, మాద జల, బోదాసు రాజరెడ్డి, నర్సారెడ్డి, ఏనుగు నాగిరెడ్డి, ముక్కెర ముత్యం, బొంగోని భూమాగౌడ్, చెరుకు రాజేశ్వరశర్మ, ఎంపీటీసీ మండల శ్రీనివాస్, మాజీ తాజా సర్పంచ్ బత్తిని రాజేశం, జక్కుల చంద్రశేఖర్, మంద రమేష్, బెక్కెం తిరుపతి, నాయకులు మన్నెగుండ్ల నర్సయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో 2004-05లో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వెంకటాపూర్ గ్రామ శివారులోని శ్రీవేంకటేశ్వర గుట్ట ప్రాంతంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒక్కచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా గడిపారు. ఒకరికి ఒకరు అండగా ఉంటూ ఒకే కుటుంబంగా ఉందామని, కుటుంబంలో ఏ ఒక్క కుటుంబ సభ్యులకు సమస్యలు ఉన్నా వెంట నిలబడుతామన్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులు చంద్రప్రకాశ్, శివ, సత్యలక్ష్మీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సందేశ్, మహేష్, రాజేంద్రప్రసాద్, మహేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆర్యవైశ్య సంఘ నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



వాణినగర్ ఆర్యవైశ్య కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జిల్లా గంగాధర్,విజయ్ దంపతులు,వాణినగర్ అధ్యక్షులు జిల్లా ప్రకాష్,కార్యదర్శి బొల్లపు బాపన్న,ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళలు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి,దేవేందర్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ పిప్పరి అనితశ్రీనివాస్,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## జీరో విద్యుత్ బిల్లు అందజేత

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మండలంలోని కొనరావుపేట గ్రామంలో గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంకు సంబంధించిన విద్యుత్ బిల్లు జీరో బిల్లును విద్యుత్ అధికారులు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కని పరందాములు, మారు గంగారెడ్డి, స్వామి, రాజేందర్, సాయిరెడ్డి, హన్మండ్లు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్‌పై జరుగుతున్న దాడులను ఖండించిన మెట్‌పల్లి కెమెరా క్లబ్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

గత కొద్ది రోజుల క్రితం నుండి ఫోటో గ్రాఫర్స్‌పై జరుగుతున్న దాడులని మెట్‌పల్లి కెమెరా క్లబ్ సభ్యులు ఖండించారు.ఆదివారం మెట్‌పల్లి పట్టణంలో సంఘ సమావేశం నిర్వహించగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన ఫోటో గ్రాఫర్ సాయికుమార్ అనే వ్యక్తిని కార్యక్రమం ఉందని పిలిచి హత్య చేయడం, విశాఖపట్నంలో పెళ్ళిరూంలో బంధించి దాడులుచేయడం సరికాదన్నారు. ఫోటోగ్రాఫర్స్ అనే వారు ప్రతికార్యక్రమంలో కుటుంబ సభ్యుడిలా ఉంటారాని ఇలాంటి సంఘటనలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఎస్పి శ్రీధర్, ఉపాధ్యక్షుడు రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి గంగారాజం, కోశాధికారి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని గోధూర్ గ్రామంలో జయరాం హాస్పిటల్ డా.బొబ్బిలి మోహన్ బొక్కల దవాఖాన ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరంను ఎంపిపి జాజాల భీమేశ్వరి ప్రారంభించారు. ఇట్టి శిబిరంలో 110మందికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్, దేవదాస్, వినోద , సాయికృష్ణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చరణ్

కోరుట్ల, ప్రభాతవార్త




జగిత్యాల జిల్లా ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార ్యదర్శిగా పట్టణానికి చెందిన ఉరుమడల్ల చరణ్‌ను నియమిస్తూ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన చరణ్ మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామాకానికి సహకరించిన పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, నాయకులు రఘు, చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు భూమి రమణ, మర్రిపల్లి సత్యం, జిల్లా కార్యాలయ క కార్యదర్శి జుంబర్తి దివాకర్, గిన్నెల శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## 6గ్యారంటీల అమలులో ముందడుగు



కోరుట్ల, ప్రభాతవార్త :

తెలంగాణాలోని అధికార కాంగ్రెస్ ప్రభుత ్వం ఫిబ్రవరి 27వ తేదిన 200యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించే గృహజ్యోతి పథకంకు శ్రీకారం చుట్టారు. ఈ పథకం ప్రయోజనాలు ఈనెల నుండి అమల్లోకి రాగా, గృహజ్యోతి పథకం కింద మండల వ్యాప్తంగా అర్హులైన విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ పంపిణీ సంస్థలు జీఓ బిల్లులు జారీ చేశారు. మండలంలోని జోగిన్‌పల్లి, మాదాపూర్ గ్రామాల్లో బిల్లు చిట్టిలను గృహజ్యోతి సబ్సిడీ కింద బిల్లు జారీ కాగా జారీచేసిన బిల్లులను వినియోగదారులకు నాయకులు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, గంగాధర్, హరీష్, శేఖర్, రమేష్, అశోక్, రాజ్‌కుమార్, శ్రీను, విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా రైస్‌మిల్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా అన్వర్

కోరుట్ల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా రైస్‌మిల్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన 21వ వార్డు కౌన్సిలర్ ఎండి అన్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా ఖలీల్, కోశాధికారిగా రఫీలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అన్వర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో రైస్‌మిల్ డ్రైవర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తానన్నారు. నాపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ రుణపడి సేవలందిస్తానన్నారు.

# ఏ రాష్ట్ర పోలీసులు అయినా చట్టబద్ధంగా మెదలవాల్సిందే

**తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి**

**ప్రొ.హర గోపాల్**

**పోగుల రాజేశంను బేషరతుగా విడుదల చేయాలి**

**పౌర హక్కుల సంఘం 50 వసంతాల సభలో**



**సారంగాపూర్,ప్రభాతవార్త :**

భారతదేశంలో ఏ రాష్ట్ర పోలీసులు అయినా చట్టబద్ధంగా మొదలవలసిందేనని ప్రొ.హర గోపాల్ అన్నారు.ఇతర రాష్ట్రాల పోలీసులు చేస్తున్న అరాచకాలపై తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌర హక్కుల సంఘం యొక్క 50 వసంతాల సభలు జరిగాయి.పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోశాధికారి అయిన పోగుల రాజేశంను గత ఫిబ్రవరీ 11న జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామం నుండి అక్రమంగా,ఎలాంటి సమాచారం లేకుండా కిడ్నాప్ చేసి తీసుకెళ్లడాన్ని ఈ సభలో తీవ్రంగా ఖండించారు.వెంటనే బేషరతుగా పోగుల రాజేశంను చతీస్‌ఘడ్‌లోని దంతెవాడ జైల్ నుండి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు.ఈ సందర్భంగా ప్రొ.హర గోపాల్ స్వయంగా పోగుల రాజేశం కుటుంబ సభ్యులను పరామర్శించి వాస్తవ విషయాలను అడిగి తెలుసుక ్న్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఎలాంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా ఛత్తీస్‌ఘడ్ పోలీసులు నేటికి రాష్ట్రంలోని ప్రజలను అక్ర ్మంగా ఎత్తుకెళ్లి తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు.ఈ పద్ధతి పూర్తిగా చట్ట విరుద్ధం అన్నారు.స్థానిక ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఇలాంటి సంఘటనలపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టం చేసి అడ్డుకోవాలని హర గోపాల్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.పోగుల రాజేశం విషయంలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విన్నవించి తగు చర్యలు తీసుకోని రాజేశం విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పోగుల రాజేశం భార్య మల్లేశ్వరి,కొడుకు శ్రీనివాస్,పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి,మార్వాడి సుదర్శన్,చుక్క గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## జగిత్యాల వార్త

### లొత్తునూర్‌లో ఎడ్ల బండ్ల పోటీలు



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండలం లొత్తునూర్ గ్రామంలో మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆదివారం నాడు శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో ఎడ్లబండ్ల పోటీలు ఘనంగా జరిగాయి.మొత్తం ఇరవై ఎడ్ల బండ్లు పోటీలలో పాల్గొనగా అందులో మొదటి బహుమతి పెంచాల లక్ష్మణ్ పొన్నరాంకు గౌడ సంఘం తరపున పావు తులం బంగారం,రెండవ బహుమతి బంగుడపు ఆరాధ్య దమ్మన్నపేటకు గోనె కోటయ్య ఎనిమిది తులాల వెండి,మూడవ బహుమతి కక్కర్ల రంజిత్ రావు,రాపల్లి గెలుపొందగా గుంటుకుల వేణు నాలుగు తులాల వెండి దాతలు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.అనంతరం భక్తులకు కీ.శే మైదం సదయ్య కుమారులు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో పుట్టపాక సత్యం,రేగొండ సత్యనారాయణ,పొన్నం స్వామి,ఆకుల రాజు,కొప్పు తిరుపతి,చిరుత తిరుపతి,సుమన్,శేఖర్,గ్రామ ప్రజలు,దీక్ష స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### నేరెళ్లలో ఎడ్ల బండి పోటీలు



**ధర్మపురి,ప్రభాతవార్త :**

శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలోని సాంబశివుని దేవస్థానం పాలకమండలి ఆధ్వర్యంలో ఎడ్ల బండి పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు.ఇట్టి పోటీల్లో పొట్టపెల్లి సాగర్ విజేతగా నిలువగా,షేక్‌బాషు ద్వితీయ బహుమతి గెలుచుకున్నాడు.అలాగే జాడి కిట్టు మూడో స్థానంలో నిలిచారు.విజేతగా నిలిచిన సాగర్‌కు నేరెళ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసారపు బాలగౌడ్ పక్షాన 4 గ్రాముల బంగారాన్ని బహుమతిగా అందించారు.ద్వితీయ బహుమతిగా 3 గ్రాముల బంగారాన్ని బైరి ఎల్లయ్య సునీతలు అందించారు.తృతీయ బహుమతి గెలుచుకున్న వారికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు తీగెల తిరుపతి 10 గ్రాముల వెండిని బహుకరించారు.ఎడ్లబండ్ల పోటీల నిర్వాహకులుగా జాజాల రవీంధర్ వివరించగా ఇట్టి కార్యక్రమాల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజగౌడ్,వైస్‌చైర్మన్ జాజాల రమేష్,ఎంపిటిసి సభ్యుడు సత్యం,పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**ధర్మపురి,ప్రభాతవార్త :**

ఆదివారం గొల్లపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వద్ద మండలానికి చెందిన 119 లబ్ధిదారులకు కోటి పంతొమ్మిది లక్షల విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సారెస్పీలో నీటి మట్టం తక్కువగా ఉండటం వల్ల రైతులకు సాగునీరు అందించే విషయంలో కొంత సమస్య ఏర్పడడం జరుగుతుందని దాని గురించి ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడడం జరిగిందని సాగునీరు అందించే విషయంలో ఏర్పడుతున్న సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని గత ప్రభుత్వ హాయంలో రైతుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు.ఈనెల 12 నుండి డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని మహిళా అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగిందని,రాష్ట్ర మహిళా సోదరీమణులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.మా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జమీర్,ఎంపిపి నక్క శంకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,ముస్కు నిశాంత్‌రెడ్డి,గొల్లపల్లి ప్రత్యేక అధికారి



సాయిబాబా,సీనియర్‌నాయకులు భీమ సంతోష్, రాపల్లి గంగన్న,పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, గురిజెల బుచ్చిరెడ్డి, విజయ్, దిలీప్, ఎంపిటిసిలు మంజుల రవీంధర్‌రావు,గోవిందుల లావణ్యతిరుపతి,మాజీ సర్పంచులు, ఉప ్సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో శాంతి స్థాపన ఆధ్యాత్మిక మార్గంతోనే సాధ్యం

**- కాంగ్రెస్ ముస్తాబాద్ మండల**

**అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

సమాజంలో శాంతి స్థాపన ఆధ్యాత్మిక మార్గంతోనే సాధ్యమని కాంగ్రెస్ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ మాత ఆలయం నుంచి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా జడ్పిటిసి గుండం నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధితో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పాలనే ఉద్దేశ్యంతోనే అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం నుంచి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం వరకు ఎన్ఆర్ఈజిఎస్ 10లక్షల నిధులతో మెట్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 100 రోజులు పూర్తికాక ముందుకే అన్ని గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య, ఎంపిటిసి దేవేందర్, మాజీ ఎఎంసి చైర్మన్ అంజన్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ రాజయ్య, సత్యం, కాంగ్రెస్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, సుధాకర్ రావు, దేవయ్య, కొండం రాజిరెడ్డి, బాల్ రావు, ఎల్లం శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పురోహిత సేవలను గుర్తించి జాతీయ అవార్డు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

జ్యోతిష్య, వాస్తు పురస్కారం స్వర్ణ సింహ కంకణ సన్మానితులు వీరనారాయణ చార్యుల వాస్తు పురోహిత సేవలను గుర్తించి శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ ఆర్యాణి సకల కళా వేదిక జాతీయ స్థాయి జై భారత్ 2024 అవార్డుల ప్రదానోత్సవం వెలుగు రేఖలు సంకలన ఆవిష్కరణ మహోత్సవం ఆధ్వర్యంలో జ్యోతిష్య వాస్తు పురోహిత రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను సుల్తానాబాద్ పట్టణానికి చెందిన దైవజ్ఞ, బ్రహ్మశ్రీ చిలుమోజు, వీరనారాయణ చార్యులకు జాతీయ పురస్కారం, స్వర్ణ సింహ కంకణం చేతికి అలంకరించి ఘనంగా సన్మానించారు. ఆదివారం కరీంనగర్‌లోని కలెక్టరేట్ రోడ్డు ఫిలీం భవన్‌లో నిర్వహించిన జాతీయ పురస్కారాల కార్యక్ర ్మంలో సంస్థ సభాధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత, ఫౌండర్ ఆర్యాణి ఫౌండేషన్ దూడ పాక శ్రీధర్, ముఖ్య అతిథి వైరాగ్యం ప్రభాకర్, ప్రముఖ కవి భవానీ సాహితీ, డాక్టర్ రజనీ రుద్రమ చైర్మన్ అండ్ ఫౌండర్ క్రాంతి జ్యోతి గ్రూప్స్, పిట్టల రవి బాబు, పోర్ల వేణుగోపాల రావు, వేను రెడ్డి, మని రాయల్, గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ ఆర్యాన్ని సకల గళా



వేదిక వారు కలిసి బ్రహ్మశ్రీ చిలుమోజు వీరనారాయణ చారికి జాతీయ పురస్కారంతోపాటు ఘనంగా సత్కరించి, అవార్డు, ప్రశంస పత్రాన్ని, స్వర్ణ సింహ కంకణము అలంకరించి, అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ పురస్కారంతోపాటు తనకు స్వర్ణకంకణం అందించిన శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ బాధ్యులకు వీరనారాయణ చార్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# 16 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం

**- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్**

పెద్దపల్లి, ప్రభాత వార్త:

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు మేరకు మండలంలో అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, 16 కోట్లతో ప్రతి గ్రామంలో సిసి రోడ్ల ఏర్పాటు చేస్తున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఆదివారం మండలంలోని పాలకుర్తిలో ఆయన సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ... తన ఎన్నికల సందర్భంగా చాలా గ్రామాలో రోడ్ల నిర్మాణం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించడం జరిగిందని, అప్పుడు ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రస్తుతం 16 కోట్లతో రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఇందులో ఈజీఎస్ నిధులు రెండు కోట్లని, మిగతా తన ఫండ్ అని పేర్కొన్నారు. బసంత్ నగర్ నుండి తెలుగు మీడియం మీదుగా సమ్మక్క గద్దెల వరకు సరైన



రోడ్డు మార్గం లేకపోవడం వలన నిత్యం వందలాది మంది ఇబ్బందులు పడుతున్నారని, అందరి సూచన మేరకు ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. గత టిఆర్ఎస్‌ప్రభుత్వం పల్లెల్లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టలేదని ఆరోపించారు. నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్‌ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అందరికి అందేలా చూస్తామని పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ నేతృత్వంలో ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాత రవీందర్, పరిషవేణి శ్రీనివాస్, మెర్గ అశోక్, గంగాధర రమేష్, అనిల్ రావు, చిలగాని రాజేశం, తలారి శంకర్, పొన్నం సత్తయ్య, వాసుదేవ రావు, బాదావత్ శంకర్, పోతుల ప్రసాద్, దుర్గం జగన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళ సావిత్రి బాయి పూలే



పెద్దపల్లి, ప్రభాతవార్త.

సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ పెద్దపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు హాజరై మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలని అన్నారు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళ ఉద్యమకారునని అన్నారు. యుక్త వయస్సులోనే తన సౌఖ్యాలను వదులుకొని అణగారిన వర్గాల బాలికలకు పాఠశాలలు పెట్టి, మనువాదులు అన్ని ఆటంకాలు సృష్టించిన వాటిని అధిగమించిన గొప్ప మాతృమూర్తి అని, మూఢ విశ్వాసాలు ఆచరించినంత కాలం ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాదని గుర్తించి, హేతుబద్ధ కవితల్లో ప్రతిబింబించే వారని, క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రి బాయి పూలే ఆధునిక భారత దేశ చరిత్రలో ధృవతారగా వెలుగుతూనే ఉంటుందని సావిత్రి బాయి పూలేను ప్రభుత్వం మొదటిఉపాధ్యాయురాలుగా ప్రకటించాలని కోరారు. మద్యాన్ని బంద్ చేసి, సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలని, ఈ దేశంలో చదువే ప్రధానమైన ఆయుధమని, పాలకులను ప్రశ్నించేతత్వం రావాలంటే నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందించాలని కోరారు. సావిత్రి బాయి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి విద్యా బోధనలకు బాలికలకు అంకితమైందని, సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం పెద్దలతో ఘర్షణ పడవలసి వచ్చిన బెదరకుండా ఆమె ఆశయాలను కొనసాగించినప్పుడే ఆమెకు మనం అర్పించే నిజమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి సీపెల్లి రవీందర్, మోదంపల్లి శ్రావణ్, శివాజీ నవీన్, సునీల్, బిట్టు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమరాలతో నేరాల నియంత్రణ

**- ఎస్ఐ స్వామి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గ్రామాల్లో సిసి కెమరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రించవచ్చని బసంత నగర్ ఎస్ఐ స్వామి అన్నారు. శనివారం పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి, దేవునిపల్లి, రంగాపూర్, రాఘవాపూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ స్వామి మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల వేళ పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అందుగులపల్లి గ్రామానికి ఎస్ఐ స్వామి రావడంతో గ్రామ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారే శ్రీనివాస్ యాదవ్, దొమ్మటి సది, దామా సది, కారే రాజ్‌కుమార్, కారే రవి, ఇట్యాల అనిల్, కారే అనిల్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నాయి

**- చాయ్ హోటల్లో బిఆర్ఎస్ చర్చలు**

చందుర్తి, ప్రభాతవార్త.



అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన అనంతరం బిఆర్ఎస్ నాయకులు చందుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో చాయ్ హోటల్లో ఆదివారం సాయంత్రం సమావేశమై రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహ రావు ఓటమి చెంగా, అప్పటి నుంచి నైరాశ్యంలో ఉన్న నాయకులు అనుకోకుండా మండల కేంద్రంలో చాయ్ హోటల్లో కలిసి రానున్న పార్లమెంట్ ఎన్నికల పరిస్థితులపై సమీక్షించారు. కథలాపూర్ మండల కేంద్రానికి వెళ్తున్న మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాబు రెడ్డి, చందుర్తి మండల సింగల్ విండో చైర్మన్‌లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్ రావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు కమలాకర్ రావు తదితరులు హోటల్లో చాయ్ తాగుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఏ విధంగా ముందుకెళ్లాలి, అధికార బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనడం ఎలా అనే అంశంపై చర్చించారు. జిల్లాలో చాలామంది బిఆర్ఎస్ పార్టీని వీడుతున్న నేపథ్యంలో వీరందరూ సమావేశమై మాట్లాడుకోవడం విశేషం. ఈ సమావేశంలో నాయకులు కొమ్ము రమేష్, కుమ్మరి మల్లయ్య, ప్రసాద్, ముద్ర కోల వెంకటేశం, మనోహర్, బాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2003-04 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న పాఠశాలలకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశ్యంతో అందరు ఒక చోట చేరి వారం రోజుల క్రితం పాఠశాల ప్రాంగణాన్ని శుభ్ర పరిచి ఆవరణలో ఉన్న చెట్ల రంగులద్దారు. పాఠశాలలో ఉన్న బోరు భూగర్భ జలాలు అడుగంటడంతో బోరు పని చేయకపోవడంతో పాఠశాలకు 5వేల రూపాయల మోటార్ కొనుగోలు చేసి వాటర్ అందేలా కృషి చేశారు. పాఠశాల ఆవరణలోని రాధాకృష్ణ విగ్రహానికి రంగులద్ది విద్యార్థుల సౌకర్యార్థం కొరకు సుమారు 20వేల రూపాయల విలువజేసే ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అందించారు. అనంతరం తమ చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మైమరిచిపోయి ఆనందకరమైన వాతావరణంలో కార్యక్రమాన్ని కొనసాగించారు. పూర్వ విద్యార్థులు చేసిన సేవా కార్యక్రమానికి గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## మెట్‌పల్లి వార్త

## పొలాలు ఎండిపోతున్నాయి

**-- ఎమ్మెల్యేకు రైతుల వినతి**

పెద్దపల్లి, ప్రభాత వార్త:

కష్టపడి సాగు చేసుకున్న పొలాలు ఎండిపోతున్నాయని పలువురు రైతులు ఆదివారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకుపోయారు. పాలకుర్తిలో ఏర్పాటు చేసిన రోడ్డు నిర్మాణం కార్యక్రమానికి హాజరైనా మక్కాన్ సింగ్ తో మండలానికి చెందిన కుక్కల, గూడూరు రైతులు సమావేశం అయ్యారు. పంట చేతికొచ్చే ఈ దశలో పొలాలు ఎండిపోతున్నాయని, పెట్టిన పెట్టుబడులు వచ్చే అవకాశం కూడా లేదని వారు ఆయనతో మొరపెట్టుకున్నారు. గతంలో బండలవాగు ప్రాజెక్టు ద్వారా తమకు నీళ్ళందలేదని, ప్రస్తుతం బండలవాగు అడుగంటుకోవడంతో సుమారు 100 ఎకరాలలో సాగు చేసిన పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. పొలాలకు నీళ్ళు అందే విషయంలో తాను అధికారులతో మాట్లాడడం జరిగిందని, రైతులు ఎవరు అధైర్య పడవద్దని, నీళ్ళు అందే విధంగా మరోకసారి అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఘన సన్మానం




ఓదెల, ప్రభాత వార్త:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ఓదెల మండల నాయకులు ఘనంగా సన్మానించి ఆయన ఫోటో ఫ్రేమ్ ను బహుకరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో శ్రీరాంపూర్ మాజీ జడ్‌పిటిసి సారయ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి రవి గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, గోపగోని చింటూ, బైరి సంతు, తోట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బుర్రకొండయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన సిపిఐ నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం హక్కులు పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర కొండయ్యగౌడ్ కుటుంబాన్ని ఆదివారం బీసీ సంక్షేమశాఖ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం గౌడ హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి బుర్ర కొండయ్య అని అన్నారు.బుర్ర కొండయ్య జీవితం పోరాటాలకు నిలువెత్తు సాక్ష్యమని నా చిన్నతనం బుర్ర కొండయ్య పోరాటాలను చూసి స్ఫూర్తిని పొందానని పొన్నం అన్నారు.



# నేత కార్మికుల ఉపాధి అవకాశాలు కల్పించాలి

**బకాయిల వెంటనే విడుదల చేయాలి**

**బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల నేత కార్మికుల ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. అదివారం సిరిసిల్ల తెలంగాణ భవనంలో నిర్వహించిన సమావేశంలో జిందం చక్రపాణి మాట్లాడుతూ బతుకమ్మ చీరాల బకాయిలను విడుదల చేయాలని ఓడిపోయిన వ్యక్తిని సన్మానం చేయడం జరిగిందని తెలుసుకుంటే చీరాల బకాయిలను విడుదల చేయించడం జరుగుతుందని అన్నారు. 2నెలలు గడిచిన బకాయిలను విడుదల చేయించడం లేన్నందున ఈ నెల 15 బిఆర్ఎస్ అధ్వర్యంలో ధర్నా చేయడం జరుగుతుందని అన్నారు.దేశంలో ఎకడైన రైతుల తరువాత నేతన్నలను గౌవరవించడం జరగుతుందని అన్నారు. గతంలో సిఎం కేసిఆర్ సిరిసిల్ల నుండి 50 మంది పద్మశాలిలను హైదరాబాద్‌కు పిలుచుకోని కార్మికుల సమస్యలపై చర్చిండం జరిగిందని అన్నారు. నేత కార్మికులకు ఉపాధి అవకాశలు కల్పించే విదంగా కూలి 6వేల నుండి నెలకు 15వేలు సంపందించుకొనేల చేయలని అర్డర్లను అందించడం జరిగిందని అన్నారు.ఇసుక మాపియా, ల్యాండ్ మాపియా, బతుకమ్మ మాపియా అంటే ఏమిటో కేకే మహేందర్ రెడ్డి కే తెలియాలని అన్నారు. వస్త్ర పరిశ్రమపై అవగాహన లేకపోతే మాపియా అని అనడం జరగుతుందని అన్నారు. 15వ తేదిలోగా బయిలను విడదుల చేయకుంటే ధర్న చేయడం




జరుగుతుందని అన్నారు. ప్రజల సంక్షేమ పథకాలను ఏ ప్రభుత్వలు కొనసాగిచడం జరుగుతుంది,కాని తెలంగాణ ప్రభుత్వం గత ప్రభుత్వం బతుకమ్మ చీరాల అర్డర్లులకు పేరు మార్పిడి చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుడూరి ప్రవిణ్,అకునూరి శంకరయ్య,శ్రీనివాస్, లక్ష్మీనారయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల ఏలుబడిలో సింగరేణి అనేక రకాల దోపిడీకి గురైంది

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



గత పాలకుల ఏలుబడిలో సింగరేణి అనేక రకాల దోపిడీకి గురైందని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం సంస్థల నిధులను విచ్చలవిడిగా వాడుకుందని అన్నారు. ఇప్పుదున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో సింగరేణిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సింగరేణిలో ఖాళీలను భర్తీ చేస్తున్నారని, దాని కోసం ఎక్స్‌టర్నల్, ఇంటర్నల్ నోటిఫికేషన్ ఇచ్చిందని, అంతేగాకుండా కారుణ్య నియామకాల ద్వారా ఏడాదికి 1000కి పైగా ఉద్యోగాల భర్తీకి అటు ప్రభుత్వం, ఇటు యాజమాన్యం కృషి చేస్తుందని, అంతేగాకుండా కొత్త బొగ్గు గనుల కోసం ఐఎన్‌టియుసి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో ఇటీవల కాలంలో కేంద్ర కోల్ సెక్రటరీ అమృత్ లాల్ మీనాను కలిసి కోరిన ఫలితంగా తాడిచర్ల 2 సింగరేణికి కేటాయించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఒప్పుందకుందని, తాడిచర్ల 2 సింగరేణికి ఒక మణిహారం అని, దాని ద్వారా ఏడాదికి 5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం ఉందని, మొత్తం 180 మిలియన్ టన్నుల బొగ్గు 30 ఏళ్ల పాటు ఉత్పత్తి చేసే అవకాశం ఉందని, ఇక్కడ లభించే బొగ్గు జి 10కి సంబంధించిన బొగ్గు అని, దాని ద్వారా సంస్థకు 400 కోట్ల రూపాయల లాభాలు వస్తాయని, అంతేగాకుండా షెడ్యూల్ ఏరియాలో ఉన్న కోయగూడెం 3 చట్ట విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తులకు గత ప్రభుత్వం అంటగట్టిందని, దానిని అడ్డుకోవడంతోపాటు రాబోయే 4 ఏళ్లలో వెంకటాపురం, కెకె 6, శ్రవణపల్లి లాంటి అనేక కొత్త బొగ్గు గనుల ఏర్పాటు కోసం కృషి చేసి వంద మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పని చేసేలా చూస్తామని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో తప్పకుండా అమలు చేస్తామని, అందులో భాగంగా ఆర్జీ 1 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం త్వరలోనే జరుగుతుందని, రామగుండం, శ్రీరాంపూర్ ఏరియాలో రాపిడ్ గ్రావిటీ ప్లాంట్‌ల ద్వారా సురక్షిత మంచినీటి కోసం ఐఎన్‌టియుసి చేసిన కృషి ఫలించిందని, రాబోయే రెండు, మూడు రోజుల్లో దానికి సంబంధించిన పనులు ప్రారంభంకాబోతున్నాయని అన్నారు. ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నాయకులు ధర్మపురి, దాస్, వికాస్ కుమార్ యాదవ్, శంకర్ నాయక్, ఎట్టం కృష్ణ, మార్కండేయ, కొంగర రవి, సత్తయ్య, గుండేటి శ్రీనివాస్, సాగర్, ఉమేష్, జాన్, సాగర్, అల్లావుద్దీన్, శ్రీనివాస్, మల్లికార్జున్, ఆకుల రాజయ్య, రాజేందర్, విజయ్, సైదులు, రవీందర్, అవినాష్, వెంకటేష్ తదితరులున్నారు.

## మీ సేవా సెంటర్లకు 33 దరఖాస్తులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట, రేగుంటద, రాఘవపేట గ్రామాలలో మీసేవ నూతన సెంటర్లకు దరఖాస్తులు 33 వచ్చాయని మల్లాపూర్ మండల తహసీల్దార్ వీర్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి దరఖాస్తులలో మొగిలిపేట గ్రామానికి సంబంధించి 13, రేగుంట గ్రామానికి సంబంధించి 10, రాఘవపేట గ్రామానికి సంబంధించి 10 దరఖాస్తులు అందగా వీరిలో అర్హులైన వారినిపరీక్షతో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## యామాపూర్‌లో బోనాలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని యామాపూర్ గ్రామంలో ఆదివారం బద్ది పోచమ్మకు బోనాలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు పాల్గొని గ్రామస్థులందరూ సుఖసంతోషాలతో జీవించాలని మొక్కుకుని బోనాలను సమర్పించరాఉ. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోర్గం వివేక వర్దిని మహేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి సద్వినియోగపరుచుకోవాలి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

అర్హులైన వారందరూ గృహజ్యోతి సద్వినియోగపరుచుకోవాలని ఇబ్రహీంపట్నం ఎంపిటిసి మండల ఫోరం అధ్యక్షుడు పొనకంటి వెంకట తెలిపారు. ఆదివారం మండలంలోని వర్షకొండ గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి కరెంట్ జీరోబిల్లును ఆదివారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి జలేష్, ఎస్సి సెల్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గంగాధర్, కాంగ్రెస్ నాయకుడు శంకర్, ప్రశాంత్, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## వెంపేట్‌లో జీరో బిల్ ప్రారంభం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మండలంలోని వెంపేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 200 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాం జీరో బిల్లు ఆదివారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో లైన్మెన్ వినోద్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేంధర్‌రెడ్డి, నాయకులు రాజరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్‌కుమార్, శంకర్‌రెడ్డి, లింగారెడ్డి, సుకుమార్‌రెడ్డి, లింగారెడ్డి, బాపురెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల వార్త**

## కవులకు రచయితలకు ఎల్లమ్మ పురస్కారాలు

**- రంగినేని ఎల్లమ్మ పురస్కారాల పంపిణి**



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలోని రంగినేని ట్రస్టు ద్వారా తల్లిదండ్రులు కోల్పయిన చిన్నారులకు చదువు అందిస్తు ఉత్తమ పౌరులుగా తీర్చిదిదడం జరుగుతుందని కవి అందేశ్రీ అన్నారు. రంగినేని ఎల్లమ్మ పురస్కారాలను రంగినేని ట్రస్టు నిర్వహకులు సుజాత మోహన్ రావు అధ్వర్యంలో ముఖ్య అతిదులుగా కవి అందేశ్రీ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హజరయ్యరు. ఈసందర్భంగా కవి అందేశ్రీ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా ఇప్పటికే వేలమందికి చదువు నేర్పించడం జరిగిందన్నారు. మోహన్ రావు తల్లి జ్ఞాపకంగా ప్రతి సంవత్సరం రచయితకు,కవులకు ఎల్లమ్మ పేరుతో వారి అవార్డులను అందజేడం జరుగుతుందని అన్నారు. సాహిత్య రంగాన్ని ప్రోత్సహిస్తు 2005 నుండి వారికి అవార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం 66 మంది కవుల రచనలు పరిశీలించి రెప్పవాలన రాత్రి కవితా సంపుటిని ఉత్తమమైనదిగా ఎంపిక చేసి రచయిత వంశీ కృష్ణ రంగినేని ఎల్లమ్మ పురస్కారం అందజేయడం జరిగిందన్నారు. వంశీకృష్ణ మరెన్న రచనలు రాయాలని అన్నారు.సమాజంలో అత్యంత ప్రభావం చూపే సాహిత్యాన్ని అదరిస్తున్న రంగినేని ట్రస్టు నిర్వహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎన్ ప్రసాద్, కవి జూకంటి జగనాథ్నం,మద్దికుంట లక్ష్మణ్, కోశాధికారి నవీన్ కుమార్, నారాయణ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ళ



రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన రొడ్డ లక్ష్మి కిడ్నీ సమస్యకు సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు.సహాయం కొరకు మంత్రి శ్రీధర్‌బాబు కు తెలిపారు. వెంటనే మంత్రి స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి 2,50,000 ల ఎల్ఓసీ మంజూరు చేయించి శ్రీధర్‌బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.మంత్రి శ్రీధర్ బాబుకు అండగా నిలిచినందుకు రొడ్డ లక్ష్మి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# మంత్రి చొరవతో మంథనిలో మెగా జాబ్‌మేళా

**- ఎంపికైన అభ్యర్థులకు నియామాక పత్రాలు అందించిన జెసి**



**మంథని - ప్రభాతవార్త :** ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల ్పనక కోసం ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళను యువత సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా జాబ్‌మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామాక పత్రాలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ అందించారు. ఆదివారం మంథనిలోని నృసింహా కిరణ్ గార్డెన్స్‌లో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాను ఆమె సందర్శించి ఎంపికైన అభ్యర్థులకు ఆమె నియామాక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగాల్లోని ఉపాధి అవకాశాలను తెలియజేస్తు అర్హులైన వారికి వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంథనిలో మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఐటీ, ఫార్మ,నిర్మాణ రంగం, మార్కెటింగ్ మొదలగు వివిధ రంగాలకు చెందిన 85 కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఆమె తెలిపారు. మెగా జాబ్‌మేళాను ఉపయోగించుకుని ప్రైవేట్‌రంగాల్లో ఉద్యోగాలను సాధించాలన్నారు. ఈ జాబ్‌మేళాను రామగుండం సీపి ఎం. శ్రీనివాస్ రెబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అందుబాటులో ఉన్న ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో 1377 మంది నిరుద్యోగులు ధరఖాస్తు చేసుకోగా 330 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు అదేవిధంగా 629మంది అభ్యర్థులు షార్టు లిస్టులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఎఫ్ఓ సురేష్, జిల్లా ఉపాధి అధికారి తిరుపతిరావు, మంథని మండల కాంగ్రెస్ అద ్యక్షుడు అయిలి ప్రసాద్‌తో పాటు కాం గ్రెస్ పార్టీ నాయకులు వివిధకంపెనీల హెచ్‌ఆర్‌లు పాల్గొన్నారు.

# నెలలకు నెలలు జీతాలు ఇవ్వరు

**- మెస్ బిల్ ఇవ్వరు - కోడిగుడ్ల డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియదు**
**- ఉద్దర భోజనం పెట్టడం ఎలా - 23 నెలలుగా వెట్టి చాకిరి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా ఎఐటియుసి మధ్యాహ్న భోజన జిల్లా కమిటీ సమావేశం ఎంపిడిఓ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కమిటీ మధ్యాహ్న భోజన సమస్యలపై చర్చించుకున్నారు. దాదాపు ఐదు నెలల గౌరవ వేతన, మూడు నెలలుగా మెస్ బిల్లులు, బ్రేక్ ఫాస్ట్‌కు సంబంధించిన బిల్లు ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని మండల విద్యా శాఖను జిల్లా విద్యా శాఖను బిల్లుల కోసం సంప్రదిస్తే రేపు మాపు అంటూ వెల్లదీస్తూ కార్మికులపై అనేకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మార్కెట్లో కోడిగుడ్ల రేటు దాదాపుమూడు సంవత్సరాలుగా ఆరు రూపాయలకు ఉంటే ప్రభుత్వం ఐదు రూపాయలు చెల్లిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఐదు రూపాయలతో కోడిగుడ్డే రాదని, దానిని ఊడకబెట్టి ఇయ్యడం ఎలా మహా ప్రభు అంటూ తాము అందించలేమని కలెక్టర్‌కు, విద్యా శాఖ అధికారులకు అనేక మార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను కోడి గుడ్లను అందించకుంటే హెచ్‌ఎంలు మోమో ఇవ్వండి మూడు సార్లు మేము ఇచ్చి అనంతరం తొలగిద్దామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఇదెక్కడి న్యాయం అని, నెలలకు నెలలు జీతాలు ఇవ్వరు, మెస్ బిల్లులను ఇవ్వరు, కోడిగుడ్ల డబ్బులు అయితే ఎప్పుడువస్తాయో తెలియదని, ఈ ఉద్దెర భోజనం పెట్టడం ఎలా అధికారులు ఆలోచించాలని అన్నారు. 3వేల గౌరవ వేతనం తీసుకుంటున్న మధ్యాహ్న భోజన కార్మికులపై ముప్పేట దాడి ఎలా అని, 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులు వెట్టి చాకిరి చేస్తూ ఉద్దెర భోజనాన్ని అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పడుతూ ఆర్థిఖ ఇబ్బందులకు గురైతూ మధ్యాహ్న భోజనాన్ని పిల్లలకు అందిస్తున్నామని అన్నారు. వారిని వంటలు బాగా చేయడం లేదని వ్యక్తిగత కక్షలతో అనేక చోట్ల తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది న్యాయమా అంటూ అధికారులను ప్రశ్నించారు. మార్చి 17 తారీఖులోపు ఫిబ్రవరి నెల వరకు ఈ విద్యా సంవత్సరం సంబంధించిన మొత్తం పెండింగ్ బిల్లులు చెల్లించని యెడల మార్చి 18 సోమవారం రోజున జిల్లాలోని 14 మండలాల మధ్యాహ్న భోజన కార్మికులు ఒక రోజు బంధు నిర్వహించి, కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన జిల్లా కమిటీ పెద్దపల్లి జిల్లాప్రధాన కార్యదర్శి పూసాల రమేష్, సహాయ కార్యదర్శి రావిచెట్లు స్వరూప, ఉపాధ్యక్షులు పాతకుల కళావతి, ఉపాధ్యక్షులు జక్కుల రాజేశ్వరీ, దయ్యాల ఎల్లయ్య, ఎండి.అంజు, ఎండి.జుబేదా, కల్వచర్ల రజిత ఉన్నారు.

# ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సిరిసిల్ల నేతన్నలకు పని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి

**- నేడు సిరిసిల్లలో జరిగే రాస్తారోకోను విజయవంతం చేయండి**
**- సిఐటియు అనుబంధ తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ**




**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సిరిసిల్ల నేతన్నలకు పని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సిఐటియు అనుబంధ తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ డిమాండ్ చేశారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని సిఐటియుకార్యాయంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్, ఆసాముల సంఘం, వార్పిన్ వర్కర్స్ యూనియన్, వైపని వర్కర్స్ యూనియన్, ఇతర అనుబంధ రంగా ముఖ్య నాయకుల సమావేశం తంగళ్ళపల్లి పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కుడిక్యాల కనకయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ, తంగళ్ళపల్లి ఆసాముల సంఘం అధ్యక్షులు గోనె పర్శ రాములు మాట్లాడుతూ గత కొంత కాలంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన పవర్లూమ్, అనుబంధ రంగాల కార్మికులు, ఆసాములకు సరైన పని లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతుందని, వెంటనే అందరికీ పని కల్పించాలని ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు అందరి దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటి వరకు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుందని అన్నారు. యాజమానులు కూడా వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా పవర్లూమ్స్ బంధు పెట్టి ఆసాములకు భీములు, కోములు ఇవ్వకుండా కార్మికుల ఉపాధి దెబ్బ తీసి రోడ్డున పడేసి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని చూస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకొని వెంటనే యుద్ధ ప్రాతిపదికన పరిశ్రమపై ఆధార పడి జీవిస్తున్న అందరికీ పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో నేడు సోమవారం పెద్ద ఎత్తున సిరిసిల్లలో రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, వస్త్ర పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వారందరి కోసం జరుగుతున్న ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లిలో పని చేస్తున్న పవర్లూమ్, అనుబంధ రంగాల కార్మికులు, ఆసాములు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అందరూ నేడు ఉదయం 10గంటల వరకు సిరిసిల్ల కాలేజీ గ్రౌండ్ వద్దకు రావాలని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్, సామల నర్సయ్యా, గోరంతల రాజమల్లు, అన్నల్దాస్ గంగాధర్, కోడం వేణు తదితరులున్నారు.

# ప్రకటనల కోసమా.. ప్రయాణికుల కోసమా..?




**మానకొండూర్, ప్రభాతవార్త :** కరీంనగర్–వరంగల్ జాతీయ ప్రధాన రహదారి అయిన మండల కేంద్రంలోని చెరువుకట్ట సమీపంలో ప్రయాణికుల కోసం ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటుచేశారు. ప్రయాణికుల కోసం ఏర్పాటుచేసిన సమయపాలన సూచిక బోర్డులపై సినిమా పోస్టర్లు, పలు పార్టీల ప్రకటన పోస్టర్లు వేయడంపై పలువురు విమర్శిస్తున్నారు. ప్రయాణికుల కోసం ఏర్పాటుచేసిన బస్టాండ్‌లో సినిమా పోస్టర్లు, పార్టీల పోస్టర్లను సంబంధిత అధికారులు స్పందించి తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# డాక్టర్ కందేపి రాణి ప్రసాద్‌కు ఉమెన్ ఐకాన్ అవార్డు ప్రధానం



**సిరిసిల్ల బ్యూరో, మార్చి 10, ప్రభాతవార్త :** ప్రముఖ రచయిత, సాహితీవేత్త డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ ఉమెన్ ఐకాన్ అవార్డును అందుకున్నారు. ఇంటర్నేషనల్ పిలోంత్రఫీ సొసైటీ ఆద్వర్యంలో హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటి ఎన్‌టిఆర్ కళామందిరంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును అందజేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒక్కొక్క రంగంలో రాణించిన మహిళలకు ఈ అవార్డులను నిర్వాహకులు అందించారు. సాహిత్య రంగంలో 50 పుస్తకాలు రాసిన రాణి ప్రసాద్‌కు ఉమెన్ ఐకాన్ అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి సురభి వాణిదేవి, పిసిసి అదికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాణి ప్రసాద్‌కు ఉమెన్ ఐకాన్ అవార్డు అందించడం పట్ల పలువురు సాహితీవేత్తలు హర్షం ప్రకటించారు.

# సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

**ఓదెల, ప్రభాత వార్త:** మహిళల చదువు ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన స్వర్గీయ సావిత్రిబాయి ఫూలే ఆశయాలను నేటి తరం కొనసాగించాలని పలువురు నాయకులు అన్నారు. ఆదివారం సావిత్రి బాయి ఫూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.... మహిళా లోకానికి చేసిన సేవలను కొనియాడుతూ బాలికల విద్య కోసం పనిచేసిన భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రధానోపాధ్యాయురాలు కూడాను, విద్యా సంస్కరణ వాది, విద్యాజ్యోతి, నేటి బాలికలకు, మహిళలకు అక్షరాలు నేర్పుతున్న మనందరి తొలి మహిళా గురువు అని అన్నారు. మహిళల అభ్యున్నతికి కృషి చేసిన ఆమెను ఎప్పటికి మరవలేము అని, ఆమె భర్త జ్యోతిభా పూలే విద్యా సంస్కరణ వాది కూడాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ నర్సింగం, మాదిగ హక్కుల జిల్లా పెద్దపల్లి కన్వీనర్ కోటగిరి పాపయ్య, అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ అంబాల కుమార్, మండల సిపిఐ కార్యదర్శి కోడం స్వామి, పెండెం కుమార్, కసిరెడ్డి మహేందర్ రెడ్డి, తలపల్లి శంకర్, తలపల్లి అరుణ్, గట్టు సమ్మయ్య, జయ్ శ్రీనివాస్, తలపల్లి హనుమంతు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం
# విజయవంతం చేయాలి

**- మండల అధ్యక్షుడు రవీంద్రచారి**

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలోని సుప్రీం ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంద్రచారి ప్రకటన ద్వారాల ఆదివారం తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రానున్నట్లు తెలిపారు. మండల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కళకు వన్నె తెచ్చిన అల్ఫోర్స్ మౌక్తికం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్స్ మైదానంలో మౌక్తికం పేరుతో నిర్వహింపబడిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథులుగా పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ముందుగా వారు చదువుల తల్లి, సరస్వతికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి పోటి ప్రపంచంలో ప్రతి విద్యార్థికి కళల పట్ల అవగాహన ఉండడమే కాకుండా అందులో పాల్గొనేందుకు ఆసక్తితో





ఉండాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని త్వరితగతిన సాధించి, చాలా గొప్పగా వ్యవహరించాలని చెప్పారు. ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా ఇచ్చిన పనులను చాలా సృజానాత్మకతో చేసి గుర్తింపు పొందాలని వారు సూచించారు. వార్షిక ప్రణాళికలలో భాగంగా నిర్వహింపబడిన పలు పోటీపరీక్షలలో, క్రీడా పోటీలలో అద్భుత ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులందరికీ అతిథులు చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన వెల్కమ్ డ్యాన్స్, ఫోక్ డ్యాన్స్, బుర్ర కథ, తదితర ప్రదర్శనలు చాలా ఆకట్టుకున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమితలో కరాటే బెల్టుల ప్రధానం

- కరాటేతో క్రమశిక్షణ, ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం: ప్రిన్సిపాల్ రితేష్ మెహతా

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ పారమిత ఉన్నత పాఠశాల మంకమ్మతోటలో ఆదివారం జరిగిన కరాటె పోటీ పరీక్షలలో సుమారు 85 మంది విద్యార్థులు పాల్గొని కరాటెలోని వివిధ స్థాయి బెల్టులను సాధించారు. పారమిత సంస్థలయిన పారమిత ఎక్స్ప్లోరికా, పారమిత రెసిడెన్షియల్ పద్మనగర్ పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు మాత్రమే ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా పారమిత రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ రితేష్ మెహతా, కోఆర్డినేటర్ శ్రీనాథ్, ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఎక్జామినర్ అండ్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ కె.వసంత్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మాయిలు ప్రదర్శించిన ఆత్మరక్షణ విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కరాటెలోని కటాస్, స్పారింగ్, బ్రేక్సింగ్స్ లాంటి పలు అంశాలను చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిప్ రితేష్ మెహతా మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిని శిక్షణ పొంది ఉండాలని, కరాటెతో క్రమశిక్షణ, ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులకు కరాటె



బెల్టులను, సర్టిఫికేట్లను సాధించిన విద్యార్థులను పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్‌రావు, అధ్యాపక బృందం అభినందించారు.

# అభివృద్ధే నా లక్ష్యం - ప్రజా సంక్షేమమే నా ఎజెండా

- రామగుండం కార్పొరేషన్‌లోని పలు అభివృద్ధి పనులకు 6.5 కోట్లతో శంకుస్థాపన
- ప్రజలు సహకరిస్తే అవినీతి పరిపాలనను అంతమొందిస్తాం
- బహిరంగ సభలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఉద్ఘాటన

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు 6.5 కోట్ల రూపాయల వ్యయంతో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శంకుస్థాఫన చేవారు. ఆదివారం ఉదయం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పట్టణ అభివృద్ధి తన ప్రధాన ధ్యేమని, ప్రజల సంక్షేమమే తన ఎజెండా అని రాజ్‌ఠాకూర్ మరోసారి నొక్కి చెప్పారు. ప్రజలు సహకరిస్తే రామగుండం నియోజక వర్గంలో అవినీతిని సంపూర్ణంగా నిరోధించి, నీతివంతమైన పరిపాలన స్థాపించుకుందామనిమక్కాన్‌సింగ్ అభిప్రాయ పడ్డారు. గత పాలకులు రామగుండం ఏరియాను పూర్తిగా అవినీతి మయం చేశారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ ప్రాంతంలోని నిరుద్యోగుల బలహీనతను ఆసరాగా తీసుకొని గత నాయకులు చిన్న చిన్న కాంట్రాక్ట్ పనులకు లక్షల రూపాయలు లంచాలు తీసుకొని అమాయక విద్యావంతులైన యువకులను మోసం చేశారని ఎమ్మెల్యే తీవ్రంగా అభియోగం చేశారు. మోసాన్ని తట్టుకోలేక దిక్కులేని పరిస్థితిలో యువకులు ఆత్మహత్యలకు పాల్పడిన ఉధంతాలు ఉన్నాయని ఆయన తెలిపారు. తన హయాంలో ఎక్కడైనా ఎప్పుడైనా అవినీతి అధికారులు లేదా రాజకీయ నాయకులు కనిపిస్తే తనకు స్వయంగా సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. అవినీతిని చేధిస్తేనే ప్రగతి సాధిస్తామని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ప్రజలకు తెలిపారు. రామగుండంలో ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సుపరిపాలన సాగిస్తామంటే నిధుల కొరతతో సతమతమవుతున్న రామగుండం నియోజక వర్గానికి పెండింగ్‌లో ఉన్న బకాయిల కోసం నిధులు సమీకరించామని తెలిపారు. రామగుండం కార్పొరేషన్‌కు అలాగే నియోజక వర్గానికి ఆయా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి నిధులను రాబట్టి ఈ రోజు పలు డివిజన్లలో అభివృద్ధికార్యక్రమాలకు పట్టణ ప్రగతి, డిఎంఎఫ్‌టి, 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటుగా, సిడిపి నిధులతో 6.5 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు ఆయన వివరించారు. అలాగే రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్‌తోపాటు నియోజక వర్గానికి పారిశ్రామిక ప్రాంతానికి కర్షక ప్రాంత అభివృద్ధికి కార్యసాధకునిలాగా నిరంతరం శ్రమిస్తూనే ఉంటానని, ప్రజా సంక్షేమమే నా ధ్యేయమని, ప్రజా అభివృద్ధి నా లక్ష్యమని,



అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామని, పేదలకు ఆరోగ్య బీమా 10లక్షలతోపాటు 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, అలాగే రేపటి నుంచి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి పథకం ప్రారంభించబోతున్నామని ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార ్యక్రమంలో కార్పొరేటర్లు, కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ సమర్థవంతంగా ఎమ్మెల్యే వహరించిన ఫలితంగానే ఈ రోజు రామగుండంమున్సిపల్ కార్పొరేషన్‌కు వందకోట్ల రూపాయల నిధులు సాధించామని అన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలుపొందిన రాజ్‌ఠాకూర్ స్వయంగా తన పరిచయాలు, తనకు ముఖ్యమంత్రి లాంటి అగ్ర నాయకులతో ఉన్న పరిచయాలు సత్సంబంధాల ఫలితంగా ఈ రోజు రామగుండంకు వందకు పైగా కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ మాట్లాడుతూ గత పాలకులు, నాయకులు వందల కోట్ల రూపాయలు కేవలం కాగితాలపై మాత్రమే చూపించి, ప్రజలను, కార్పొరేటర్లను మాయ చేసి, మోసం చేశారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మరో సీనియర్ నాయకుడు పాతపల్లి ఎల్లయ్య మాట్లాడుతూ గత ఎమ్మెల్యే ప్రజలను మోసం చేసి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. మక్కాన్‌సింగ్ నీతినిజాయితీ కలిగిన పరిపాలన ప్రజలు బలపరుస్తూ అభివృద్ధి అడుగులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు కార్యకర్తలు, ఆయా విభాగాల అధ్యక్షులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయిన కోరా విద్యార్థి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నగరంలోని కోరా ఉన్నత పాఠశాలలో చదువుతున్న యోగేశ్వరి తొమ్మిదో తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయింది. ఈనెల 15వ తేదీన గుజరాత్ దగ్గరలో ఉత్తరప్రదేశ్‌లోని దాద్రా ప్రదేశంలో ఆనంద్ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొనడానికి యోగేశ్వరి మార్చి 15 నుండి 21వ తేదీ వరకు జరుగుతున్న పోటీలకు హాజరుకానుంది. దీనికిగాను పాఠశాల యాజమాన్యం విద్యార్థికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్‌లు వరప్రసాద్ రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళసంతోష్ రెడ్డి విద్యార్థికి, విద్యార్థి తల్లికి శాలువా, పుష్పగుచ్ఛం మెమొంటో బహుమతితో సత్కరించి తగిన శిక్షన ఇచ్చిన పీఈటీ దుర్గరాజుకి శుభాకాంక్షలు తెలియజేశారు. కోరా పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి, రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎంపికయినందుకు యోగేశ్వరిని ప్రశంసించారు.



## బిర్లా స్కూల్‌లో బాస్కెట్ బాల్ పోటీల సంబరాలు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** బిర్లా స్కూల్ విద్యార్థులకు అంతర్గత బాస్కెట్‌బాల్ పోటీలను నిర్వహించడం జరిగింది. పాఠశాలలో ఉన్న హౌస్‌ల వారీగా గ్రేడ్ 6 నుండి గ్రేడ్ 10 విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. బాలురకు, బాలికలకు వేరువేరుగా పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన అకాడమిక్ ఆడిటర్ హరి ప్రసాద్, పాఠశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ఉత్తమంగా రాణించాలని, నేటి కాలంలో క్రీడలకు ఉన్న ప్రాముఖ్యతను విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. క్రీడాకారుడిని అని వారి అనుభవాలను, వారి క్రీడా నైపుణ్యాన్ని విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు హరి ప్రసాద్, పాఠశాల చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ బబిత విశ్వనాధన్ బహుమతుల ప్రధానం చేశారరు. బాస్కెట్‌బాల్ కోచ్ అనిల్ జయరాం, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రెటరీ అనంతరెడ్డి, మెంబర్స్ జి.శ్రీధర్‌రావు, బి.సునీల్‌కుమార్, ఎల్.వెంకటేష్, జీవన్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు ఘన సన్మానం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ బొమ్మకల్ బైపాస్ రోడ్‌లోని వీ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘాల ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి వేలాదిమంది గీతా కార్మికులు, సంఘం సభ్యులు తరలివచ్చారు. ఆదర్శ ఎండీ.బూరుగు సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పల్లె లక్ష్మణ్ గౌడ్, రాచకొండ తిరుపతి గౌడ్, రిటైర్డ్ డిసిపి సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, చక్రధర్ గౌడ్, పొన్నం సత్యం, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పొన్నం శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాచర్ల అంజయ్య, మాచర్ల ప్రసాద్, కోట రవి, దేశిని కోటి, వివిధ జిల్లాల నాయకులు, ప్రతినిధులు, గీతా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విశ్వబ్రహ్మణ సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలో ఆదివారం విశ్వబ్రహ్మణ సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రహ్మణ సహకార సంఘాల కార్పొరేషన్ లిమిటేడ్ హైదరాబాద్ కు అనుబంధం ప్రాథమిక విశ్వబ్రహ్మణ సహకార సంఘాల 01 నుండి 15 మంది సభ్యులు కలిసి ఏర్పాటు చేసుకోని 1964 చట్ట ప్రకారం యాక్టివ్ అనుసరించి రిజిస్టర్ చేసుకోని సబ్సిడీ రుణాల ప్రభుత్వం నుండి ఎదురుచూస్తున్న విశ్వబ్రహ్మణ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం కొరకు ప్రభుత్వం తెరలేపింది. దీనికి గాను పైన మంది సభ్యుల్లో ఏడుగురు నామినేషన్ వేయడం జరిగింది. ఏడుగురు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా మునిగంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్య క్షులుగా చెనుమల్ల సంజీవ్ కుమార్, కార్యదర్శి కాసుల కిరణ్ కుమార్, డైరెక్టర్లుగా కటుకోజ్వల సదానందం, కందుకూరి వెంకటేశ్వర్లు, విజయగిరి సురేష్, శ్రీరామోజు, రాజేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రహ్మ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు తౌవిటి సదానంద చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాటూరి విద్యాసాగర్, జిల్లా



ఉపాధ్యక్షులు వెలిశాల రమేష్, జిల్లా కోశాధికారి కట్ట వెంకట చారి, సహాయ కార్యదర్శిలు కందుకూరి శ్రీనివాస్, చంద్రగిరి వేణు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యు లు శ్రీరామోజు సత్యనారాయణ, దేవరకొండ శ్రీనివాస్, కాసుల భాస్కర్, శ్రీరామోజు సురేష్, కటుకోజ్వల నాగరాజు, గాడిపల్లి సతీష్‌కుమార్, సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు మురికి పూర్ణిమ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ హేమలత, వావిలాల కొత్తూరు జయశ్రీ, వికారాబాద్ ప్రవచన రత్న బిరుదాంకితురాలు గీతా, ప్రచార కురాలు విశ్వహిందూ పరిషత్ జిల్లా మాతృశక్తి సంయోజక భాగ్యలక్ష్మి, ఫార్మర్ ఆర్గానిక్ ఫార్మింగ్ ఆదర్శ రైతు అవార్డు గ్రహీత చాలా స్వరూప, కొత్తపల్లి డాక్టర్ వాణి మేడం, చార్టెడ్ ప్రెసిడెంట్ పెళ్ళి అరుణాదేవి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్ జంజాన్ మాధవి పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి సందరెల్లి ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో సోమవారం అంతరాయం ఏర్పడుతుందని టిఎస్ఎన్‌పిడిసిఎల్ ముత్తారం ఎఇ ఆపరేషన్స్ హనుమదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి 14గంటల వరకు 11 కేవి లైన్‌పై ఉన్న చెట్ల కొమ్మలు కొట్టివేసేందుకు గాను విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

### వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి కెటిఆర్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



తొలితరం మహిళా ఉద్యమకారిణి, స్త్రీల విద్యాభివృద్ధి హక్కుల సాధనకు కృషి చేసిన సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి వేడుకలు ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గాయత్రి ఫక్షన్ హాల్‌లో నిర్వహించిన వర్ధంతి వేడుకలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మాజీ మంత్రి కెటిఆర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అహ్మద్, రాష్ట్ర మహిళా నాయకులు సంకెపల్లి సుమలతశర్మ, సుధాకర్‌శర్మ, మండల, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, పెద్దవేణి వెంకటి, నాయకులు లింగన్నగారి దయాకర్‌రావు, కొమిరిశెట్టి లక్ష్మణ్, గౌసోద్దిన్, గడ్డమీది శ్రీకాంత్‌రెడ్డి, లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, నాగరాజుగౌడ్, కమ్మరి రాజరాంలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు చంద్రం, రాంచంద్రం, నాంపల్లి, రాజు, బరిగెల మౌనిక, లాస్య, సాహిత్య, భావన, లక్ష్మిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మల్యాల మంచినీళ్ల బావికి ఆయుర్వేద శక్తి

**- చర్మ వ్యాధులకు ఆ నీళ్లే ఔషదం**

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో మంచినీళ్ల బావికి ఆయుర్వేద శక్తి నెలకొంది. చుండెలు కరిస్తే ఆ నీళ్లతో స్నానం చేస్తే వెంటనే వ్యాధి నయమవుతుంది. దీంతోపాటు చర్మ వ్యాధులకు కూడా ఈ నీళ్ల ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వేములవాడ-కోరుట్ల ప్రధాన మార్గంలో వేములవాడ నుంచి 18 కిలోమీటర్ల దూరంలో మల్యాల అనగానే సుదూర ప్రాంతాల వారికి, చుట్టూ పక్కల గ్రామాల ప్రజలకు గుర్తుకు వచ్చేది చుండేలుక బావి నీళ్లే. ఈ విశ్వంలో ప్రతి జీవి మనుగడకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఈ బావి యొక్క ప్రత్యేకతలు చుండెలుక కరచిచర్మ వ్యాధులు, మంటలు, దురద వంటి రోగాలకు ఈ చుండెలుక బావి నీళ్లే ఔషదంగా పని చేస్తున్నాయి. మనుషులకే కాకుండా సాదు జంతువులకు కూడా ఈ నీళ్లే ఔషదం లాగా పని చేస్తున్నాయి. ముఖ్యంగా ఆదివారం, గురువారం ఏడు వారాలు ఈ బావి నీళ్లతో స్నానం చేయడం (ఎడమ చేత్తో చేసుకోవడం, ఎడమ చేత్తో ఏడు బుక్కల నీళ్లు తాగటం) వంట కూడా ఈ నీళ్లతోనే చేసుకోవడం వల్ల చాలా వరకు చాలా మందికి చర్మ వ్యాధులు తగ్గుతున్నాయి. డాక్టర్ల చుట్టూ తిరిగిన, ఎన్ని మందులు వాడిన తగ్గని చర్మ వ్యాధులు ఈ నీళ్లు వాడితే తగ్గుతున్నాయి. వరంగల్, హైదరాబాద్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలతోపాటు మహారాష్ట్రతోపాటు ఇతర ప్రాంతాల నుంచి అనేక మంది వ్యాధిగ్రస్తులు వచ్చి బావి నీళ్లతో స్నానం చేసి, ఇక్కడే వంట చేసుకొని వ్యాధి తగ్గే వరకు ఇక్కడే ఉండి వ్యాధి తగ్గిన వారు ఉన్నారు.

**గ్రామ పూర్వీకులు, పెద్దలు చెప్పిన మాట ఈ బావి ఎలా వెలిసింది**

వేల సంవత్సరాల క్రితం ఈ గ్రామానికి ఒక గురూజీ స్వామి వచ్చి గ్రామంలో బిక్షాటన చేసుకుంటూ గ్రామానికి కాస్త దూరంగా నివాసం ఉండేవాడని, గ్రామంలోని కొందరు చుండెలుక కరిచి చర్మం పుండులుగా తయారయ్యి దురదతో ఇబ్బంది పడటం చూసి వారిని తన నివాస




స్థలానికి పిలిచి తన చేతులతో ఒక నీటి గుంట తవ్వి అందులో పంచ లోహాలు రాగా పత్రాన్ని ఆ గుంటలో పెట్టి గుంటలో నీళ్లతో ఏడు వారాలు స్నానం చేయమని చెప్పగా, తన చర్మ రోగం నయం కావడంతో ఆ కుంటను బావిగా తవ్వి గ్రామస్తులు చర్మ వ్యాధులకు నమ్మకంతో స్నాన మాచరిస్తున్నారు. బస్టాండ్ వద్ద ఉన్న ఈ బావికి మరమ్మత్తులు చేపట్టి ఇక్కడే స్నానపు గదులు, ఉండటానికి నివాసం ఏర్పాటు చేశారు. ఏది ఏమైనా మల్యాల చుండెలుక బావి చర్మ వ్యాధులకు మంచి ఔషధంగా మారింది.

# హుజూరాబాద్ వార్త



## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మిట్టపల్లి ప్రభాకర్ ఏకగ్రీవ ఎన్నిక

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు మిట్టపల్లి ప్రభాకర్, కార్యదర్శిగా వెల్ధి కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బండారి రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాత కమిటి పదవీకాలం ముగిసినందున కొత్త కమిటిని ఎన్నుకోవడానికి తీర్మానం చేసి నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీనియర్ పాత్రికేయులు కమలాపూర్ ప్రెస్‌క్లబ్ గౌరవ సలహదారుడు ఎంబడి రవీందర్ ఆధ్వర్యంలో నూతన కమిటి ఏర్పాటు కమిటిలో గౌరవ అధ్యక్షుడిగా పులికంటి రాజేందర్(ఎడిటర్ జన జ్యోతి), గౌరవ సలహాదారుడిగా ఎంబాడి రవీందర్, ఉపాధ్యక్షులుగా గట్టు రఘు గౌడ్, కోశాధికారిగా జన్ను వేణుగోపాల్, కార్యదర్శిగా పిల్లల రాజులు నియమించబడ్డారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా బండారి రాజు, వేల్పుల చిరంజీవి, పులికంటి రాజేందర్, కూనూరి రంజీత్, పులికంటి ప్రభాకర్, ఆడెపు సురేష్, చంద్రసేన చారి, పవన్ కళ్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ తమకు బాధ్యతలు అప్పగించిన కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై గళం ఎత్తుతూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై గళం ఎత్తుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధీగా నిలుస్తామని పేర్కొన్నారు.

## గౌడ కులస్థుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పొన్నం ను సన్మానించిన దేశిని కోటి



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

కరీంనగర్ లోని కన్వెన్షన్ హాల్ లో ఆదివారం జరిగిన గౌడ కులస్థుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను జమ్మికుంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌడ కుల బాంధవుడు దేశిని కోటి శాలువా కప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేశిని కోటిని మంత్రి ఆత్మీయంగా దగ్గరికి తీసుకుని గుండెలకు హత్తుకున్నారు. నాటి నుండి ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల బాంధవులు తడక శ్రీకాంత్, నేరేళ్ళ మహేందర్ గౌడ్, దేశిని సదానందం, శ్రీపతి నరేష్, పైడిపల్లి ఆనందం, రామ్మూర్తి, బుర్ర సంపత్, అయోధ్య గౌడ్, సదానందం, రమేష్, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత... కేసు నమోదు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం కోర్కల్ గ్రామ మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన రానవేణ సదయ్య తన ట్రాక్టర్ తో డ్రైవర్ ఎల్కపల్లి కనకయ్య అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ఆదివారం తెల్లవారు జామున అటు వైపు గస్తీకి వెళ్ళిన పోలీసులకు ఎదురుకావడంతో ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించగా డ్రైవర్, యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి ఆదివారం తెలిపారు.

# ఆటో యూనియన్ అధ్యక్షుడి ఎన్నిక

- ఏకగ్రీవంగా డ్రైవర్ల ప్రతిపాదన
- అధ్యక్ష, కార్యదర్శులను ప్రశంసించిన ఎమ్మెల్యే



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మడిపల్లి మల్లేష్‌ను 39 అడ్డాలకు చెందిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సమక్షంలో ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా మడిపల్లి మల్లేష్‌ను ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో నూతన కమిటీని, గోదావరి ఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఆదివారం రోజున ప్రకటించారు. ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అధ్యక్షులుగా మడ్డిపల్లి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా కండె కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎండి చోటు అధికార ప్రతినిధిగా మాదాసు మనోహర్‌ను, కోశాధికారిగా మాటేటి రాజేశంను, గౌరవ సలహాదారులుగా కల్వ లింగస్వామి, ఉప్పులేటి పర్వతాలు, బొంతలరాజేష్, మహంకాళి స్వామి, దీటి బాలరాజు, గట్ల రమేష్, ఆసిఫ్ పాషా, తిప్పారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎండి. రహీం, కనుకుంట్ల నారాయణ, అల్లం రవీందర్, గురజాల మధు, కటకం కుమారస్వామి, పార్వతీ గట్టయ్య, ఎస్‌కె.షరీఫ్, సంయుక్త కార్యదర్శిగా కొండపర్తి శ్రీనివాస్, ఆరేపల్లి సంపత్, మామిడి కుమార్, గుండబోయిన గట్టయ్య, జనగామ కృష్ణ, ఆడప వెంకటేష్, నీరటి స్వామి, యాదవేని పర్వతాలు, ప్రచార కార్యదర్శిగా ఓల్లాల విశ్వనాథం, బైరి సమ్మయ్య, సంఘ కుమార్ స్వామి, చిలక సతీష్, సిద్ధ నాగరాజు, కస్తూరి వెంకటేష్, సకినాల శ్రీనివాస్, కొండ సంపత్, కార్యవర్గ సభ్యులుగా బీమ సత్యం, కాటం రాజు, కామకూరి సమ్మయ్య, ఎండి.గౌస్, ఎస్‌కె.సల్మాన్, ఎండి.బషీర్, ఎండి.యూసుఫ్, కటకం రాజయ్య, ఎండి.బాషలను నియమించడం జరిగిందని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వర్గాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ అఖండ విజయాన్ని అందించిన రామగుండం ప్రజలందరికీ, నా విజయంలో భాగస్వామ్యులైన రామగుండం కార్పొరేషన్ ఆటో డ్రైవర్స్ సోదరులందరికీ పేరుపేరునా ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఆటో డ్రైవర్లు, ఓనర్లు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## కధన భేరి సభకు ప్రజలు భారీగా తరలి రావాలి

- ఎంపిపి పడగల మానస



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో కధన భేరి వాల్ పోస్టర్‌ను ఎంపిపి పడగల మానస ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన కరీంనగర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే కధన భేరి బహిరంగ సభకు పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలం నుంచి సుమారు 3వేల మంది తరలివెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూసపల్లి సరస్వతీ, మండల పార్టీ మహిళా విభాగం బిసి సెల్ అధ్యక్షురాలు కోడం సంధ్యారాణి, ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సద్దరోజా, కందుకూరి రజిత, ఎండి శాహేదాబేగం, రంగు తార, పరికేపల్లి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతితో పేదల బతుకుల్లో వెలుగు



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని గోపాల్ రావు పల్లె, చిన్న లింగాపూర్ గ్రామాల్లో గృహ జ్యోతి పథకాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి గ్యారెంటీని అమలు చేస్తుందని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలందరికీ మేలు జరుగుతుందని పేర్కొన్నారు. గృహ జ్యోతి పేదల బతుకుల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బైరినేని రాము, ఫ్యాక్స్ డైరెక్టర్ మంద నారాయణ, మిరాల శ్రీనివాస్ యాదవ్, కళ్లెపల్లి తిరుపతి రెడ్డి, కొండవేని కిషన్, కూతురి రాజు, శ్రీనివాస్, బెంద్రం మల్లయ్య, వెంకటేష్, దూది చంద్రయ్య, భూపతి రెడ్డి, భూమి రెడ్డి, భూపతి వెంకన్న, అశోక్, మిరాల సత్యం, బాల్ రెడ్డి, గుర్రం రవీందర్ రెడ్డి, లెన్కెన్ రమేష్, బొలవేని కనకయ్య, మాసిని మాధవ రెడ్డి, మంద చరణ్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ నాయకునిపై ఫిర్యాదు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులను కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన సన్మానం



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

ఆదివారం రోజున కరీంనగర్‌లోని వి కన్వెన్షన్‌లో గౌడసంఘాల ఆధ్వర్యంలో మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్‌ను సిరిసిల్ల జిల్లా నుంచి గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని అడ్డుపెట్టి తెలంగాణ బిల్లు ఆమోదం కోసం కృషి చేసిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని, ఇలాంటి వ్యక్తికి మంత్రిగా అవకాశం రావడం పట్ల ఒక సాధారణ గీత కుటుంబంలో పుట్టి అత్యున్నత స్థాయికి ఎదగడం పట్ల వారు కొనియాడారు. పొన్నం ప్రభాకర్ విద్యార్థి దశ నుంచి అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి ఎదిగిన వ్యక్తి అని, ఉమ్మడి రాష్ట్రంలో మార్కెట్ చైర్మన్‌గా పార్లమెంట్ సభ్యునిగా 42 మంది పార్లమెంట్ సభ్యులకు కన్వీనర్‌గా వ్యవహరించి, అనేక పదవులను అలంకరించి కరీంనగర్‌లో పాస్ పోర్టు కేంద్ర కార్యాలయం, ఎఫ్ఎం రేడియో స్టేషన్, కేంద్రీయ విద్యాలయం, రైల్వే లైన్ పునరుద్ధరణ, తిరుపతికి ప్రత్యేక రైలు, కరీంనగర్‌లో సిటీ బస్సులు తీసుకు వచ్చిన మహోన్నత వ్యక్తి ప్రభాకర్ అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రమంత్రిగా ఆర్టీసీని ముందుకు తీసుకెళ్లుటకు కృషి చేయాలని ఆర్టీసీ కార్మికుల పక్షాన నిలబడతాడని, బిసిల సంక్షేమ పథకాలు ప్రతి పేద బిసికి అందేందుకు ప్రభాకర్ కృషి చేస్తారని వారు ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం సిరిసిల్ల డివిజన్ అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్ గౌడ్, తంగళ్ళపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల నర్సింగం గౌడ్, జిల్లా నాయకులు కొత్త రవి గౌడ్, పోచంపల్లి పర్శ రాములు తదితరులున్నారు.

## దైవసాక్షిగా మాట ఇచ్చి తప్పారు

- బిఆర్ఎస్ పార్టీని మోసం చేసింది వాళ్లే
- చలిమెడను విమర్శించే నైతిక హక్కు లేదు



వేములవాడ, ప్రభాతవార్త.

మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని మోసం చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వెన్నుపోటు పొడిచింది మీరు కాదా అని బిఆర్ఎస్ కౌన్సెలర్ మారం కుమార్ మండిపడ్డారు. వేములవాడ పట్టణంలో బిఆర్ఎస్ కౌన్సెలర్లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మిశెట్టి విజయ్, మారం కుమార్ మాట్లాడుతూ దైవసాక్షిగా మాట ఇచ్చి వైస్ చైర్మన్ ఎన్నికల్లో పార్టీకి వెన్నుపోటు పొడిచారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒకే పార్టీలో ఉంటూ వేరే పార్టీకి అమ్ముడుపోయి సొంత పార్టీపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. మా నాయకుడిని విమర్శించే నైతిక హక్కుమీకు లేదని అన్నారు. పార్టీకి ద్రోహం చేసిన వారిని సస్పెండ్ చేయడం సమంజసమే అన్నారు. స్వలాభం కోసం సొంత పార్టీకి ద్రోహం చేసిన వారిగా చరిత్రలో మిగిలిపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సెలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50కేజీల బియ్యం



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన ఆవునూరు చంద్రయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ముస్తాబాద్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దీటి నరసింహులు ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 50 కిలోల బియ్యాన్ని కుటుంబానికి అందజేశారు. ఆయనతోపాటు యువ నాయకులు సద్ది మధు, సర్గు రాకేష్, యాగడ్ల మల్లేష్, ఉపేంద్ర, బండి శ్రీకాంత్, మచ్చ గొండయ్య, ముక్క నర్సిములు, పెద్ద శంకర్, చిన్న శంకర్, మల్యాల దేవయ్య, నల్ల వెంకటి, వడ్లకొండ భారత్ తదితరులున్నారు.

## స్థానిక ప్రజా ప్రతినిధి భర్త బెదిరింపులపై చర్యలు తీసుకోవాలి

- కొనుగోలు చేసిన ఇంటిని తిరిగి ఇప్పించాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణం శివాలయం పక్కన జలీల్‌కు చెందిన ఇల్లును కొనుగోలు చేశామని, తాము కొనుగోలు చేసిన ఇంటిని మాకు ఇప్పించాలని చందపల్లికి చెందిన బట్టు కమల అధికారులను వేడుకున్నారు. 2016లోనే ఇంటిని కొనుగోలు చేసి భర్త బట్టు మల్లయ్య పేరున రిజిస్ట్రేషన్ చేసినట్లు పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో వివరించారు. బట్టు మల్లయ్య భార్య కమల పేరును గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించారని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ మొటేషన్ కోసం మున్సిపల్ అధికారికి ఇచ్చినా కాలయాపన చేసినట్లు వాపోయారు. మున్సిపల్ ప్రజాప్రతినిధి భర్త మాట్లాడుతానని చెప్పి ఇంత వరకు కూడా న్యాయం చేయలేదని అన్నారు. మున్సిపల్ అధికారులతో కలిసి ప్రజాప్రతినిధి భర్త మేము కొనుగోలు చేసిన ఇంటిని తిరిగి అమ్మిన వ్యక్తిపై అక్రమంగా మొటేషన్ చేయించాడని ఆరోపించారు. స్థానిక ప్రజాప్రతినిధి భర్త బెదిరింపులకు పాల్పడుతున్నాడని విలపించారు. నా భర్త పొలం వద్దకు వెళ్లి వస్తుండగా జరిగిన యాక్సిడెంట్‌పై అనుమానాలు ఉన్నాయని, అధికారులు స్పందించి విచారణ జరిపించి, మాకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో కుటుంబ సభ్యులు చందు, అంజి, ఎలువాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఏజెంటు చేతిలో మోసపోయిన గల్ఫ్ కార్మికుడు

**- ఇంటికి చేర్చిన దుబాయి ఎల్లాల శ్రీనన్న సేవా సమితి**

చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పొట్ట కూటి కోసం గల్ఫ్ ఏజెంటు చేసిన మోసానికి గురై పని దొరకక దిక్కుతోచని స్థితిలో కొట్టు మిట్టాడుతుండడంతో ఆ యువకుని పరిస్థితి తెల్సుకున్న ఎల్లాల శ్రీనన్న సేవా సమితి ఆ యువకుడిని తన స్వంత ఖర్చులతో ఇంటికి చేర్చిన వైనమిది. వివరాల్లోకి వెళ్తే గుమ్లాపూర్ గ్రామానికి చెందిన గుర్రం రాజశేఖర్ పొట్టకూటికోసం దుబాయికి వెళ్లాడు. కాని గత ఆరు నెలలుగా పనిలేక కంపెని జీతం ఇవ్వకపోవడంతో తినడానికి తిండిలేకుండా ఉంటున్న సమయంలో ఆయన తండ్రి శంకరయ్య దుబాయి ఎల్లాల శ్రీనన్న సేవా సమితి ప్రధాన కార్యదర్శి చిలుముల రమేష్‌కు తెలిపారు. ఆయన వెంటనే స్పందించి దుబాయిలో ఉంటున్న సేవా సమితి అధ్యక్షులు రవి, ఉట్నూరి ఆప్జన్ ఇంచార్జీ రవి దేవిడ్‌కు తెలుపడంతో వారు స్పందించి కంపెని యాజమాన్యంతో మాట్లాడి ఇంటికి పంపించే ఏర్పాట్లను చేశారు. పాసుపోర్టు ఇవ్వడానికి ఇబ్బంది పెట్టడంతో వారు ఇండియా ఎంబాసి అధికారులకు తెలిపారు. కంపెని మేనేజర్ హెచ్ఆర్ మేనేజర్‌తో పాసుపోర్టు ఇప్పించారు. వెళ్లడానికి కనీసం డబ్బులు లేకపోవడంతో దుబాయి ఎల్లాల శ్రీనన్న సేవా సమితి సభ్యుడు



డెవిడ్ ఖర్చులకు డబ్బులు ఇప్పించి ఇండియాకు పంపించాడు. ఇండియాలో ఉన్న సేవా సమితి ప్రధాన కార్యదర్శి కరీంనగర్ జిల్లా గల్ఫ్ జేఏసి అధ్యక్షులు చిలుముల రమేష్ మాట్లాడుతూ గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండి జీవనోపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రారం ఎంపిటిసి గుర్రం రాజశేఖర్, మాల మహానాడు అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య, సేవా సమితి సభ్యులు గల్ఫ్ జేఏసి నాయకులు బడుగు అనిల్, బడుగు రాములు, బత్తుల హరీష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుబాయి ఎల్లాల శ్రీనన్న సేవా సమితికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో జూపిటర్ విద్యార్థుల పూజలు



చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో జూలపల్లి మండలంలోని జూపిటర్ ఇంగ్లీష్‌మీడియం ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈమేరకు పాఠశాల కరస్పాండెంట్ కుమార్ పదవ తరగతి విద్యార్థులను తీసుకుని వచ్చి ఆలయ అర్చకులు సింహాచలం జగన్‌మోహన్‌స్వామి శ్రీ బాష్యం నవీన్‌కుమార్ లతో ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం విద్యార్థులను అశీర్వచనాలను అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ కుమార్‌కు ఆలయ ప్రధానార్చకులు గౌరవ ప్రదంగా శాలువా కప్పి సన్మానం చేశారు. పదవ తరగతి విద్యార్థులుఅందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయుల తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆశీర్వదించారు.

## శివకేశవ ఆలయ నూతన కార్యవర్గం

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని అతిపురాతనమైన శివ కేశవ ఆలయ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు గౌరవ అధ్యక్షులుగా చొప్పదండి మున్సిపల్ కమీషనర్ గుర్రం నీరజ భూంరెడ్డి నియామకం అయ్యారు. కమిటి సభ్యులుగా ఇప్పనపల్లి సాంబయ్య, గుర్రం మల్లారెడ్డి, గుర్రం భూంరెడ్డి, నలుమాచు రామకృష్ణ, కటుకం భూమయ్య, దండ శ్రీనివాస్, అన్ని కుల సంఘాల అధ్యక్షులు జనగామ సత్యనారాయణ, సింహాచలం ప్రభాకరాచార్యులు, మల్లికార్జున్, కొమటిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కొత్తూరి మహేష్, మాడురి శ్రీనివాస్, వడ్లూరి గంగరాజు, మహేశుని సంధ్య మల్లేశం, బిజిలి అనిత తిరుపతి, కొత్తూరి స్వతంత్రభారతి నరేష్, దండె జమున క్రిష్ణ, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, చేపూరి హేమ సత్యనారాయణ గౌడ్, రాజన్నల ప్రణీత రాజు, కొట్టె అశోక్, తదితరులు నియామక అయ్యారు.

## ఎస్‌సి కార్పోరేషన్‌ను పునరుద్దరించాలి

చొప్పదండి ప్రభాతవార్త: గత ప్రభుత్వం చర్యలతో నిర్లక్ష్యానికి గురై ఉనికి కోల్పోయిన ఎస్‌సి కార్పోరేషన్‌ను పునరుద్దరించాలని పలువురు చొప్పదండి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాష్ట్ర రవాణా శాఖమంత్రి, బిసి సంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కోరారు. ఈ మేరకు ఆయన వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ హయంలో ఎస్‌సి కార్పోరేషన్‌లో రుణాలను అందజేశారని టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి



వచ్చిన తర్వాత ఎస్‌సి కార్పోరేషన్ లోన్లు పూర్తి స్థాయిలో నిలిపివేశారని అన్నారు ఎస్‌సి లకు ఎస్‌సి కార్పోరేషన్‌ద్వారా నిదులను అందజేస్తే ఆర్థికాభివృద్దిని సాదిస్తారని అన్నారు. మండలశాఖ అధ్యక్షులు బడుగు నరేష్ సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు.

## సిల్వర్ మెడల్ సాధించిన హ్యాండ్‌బాల్ క్రీడాకారులు



రామడుగు ప్రభాతవార్త: ఈనెల 8 నుండి 10 వరకు వరంగల్ జిల్లా పైడిపల్లిలో జరిగిన 45వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్స్ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ జట్టు అత్యంత ప్రతిభ కనబర్చి ఫైనల్ లో ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల సాధించిందని తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షా కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్, ఒక ప్రకటనలో తెలిపారు క్రీడాకారుల విజయం పట్ల డివైఎస్ఒ శ్రీకాంత్ రెడ్డి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్దన్, ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్ కుమార్, రమణరావు, ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి నమిలికొండ ప్రభాకర్, కోచ్ మూల వెంకటేష్, ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ సంఘ బాద్యులు పెద్దపల్లి కన్వీనర్ సురేందర్, సిరిసిల్ల కన్వీనర్ కృష్ణహరి హర్షం వ్యక్తం చేశారు.

## భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే



పెద్దపల్లి, ప్రభాతవార్త. ఆదివారం రోజున స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి, భారత మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులు సావిత్రి బాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా బహుజన సమాజ్‌పార్టీ పెద్దపల్లి కార్యాలయంలోఘన నివాళి అర్పిస్తూ, వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా కరీంనగర్ పార్లమెంట్, పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దాసరి ఉషా పాల్గొని సావిత్రి బాయిపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జిల్లా అధ్యక్షులు ఐరికిల్ల రాజనర్సయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్క తిరుపతి, అడ్వైజర్ పేగ నరేష్, నియోజక వర్గ ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, జూలపల్లి మండల అధ్యక్షులు సీపల్లి కొమురయ్య, పెద్దపల్లి టౌన్ అధ్యక్షులు రామిళ్ల శారద, నాయకులు బొంకూరి సాగర్, పల్లె ప్రశాంత్, ప్రసాద్, సౌజన్య తదితరులున్నారు.

## పొన్నంను సన్మానించిన గౌడ సంఘం నేతలు



చొప్పదండి ప్రభాతవార్త: రాష్ట్ర రవాణ శాఖ, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను చొప్పదండి గౌడ సంఘం అధ్వర్యంలో కరీంనగర్‌లోని సన్మాన సభలో ఘనంగా సన్మానించారు. గౌడ ముద్దుబిడ్డ పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్ని వర్గాల వారికి సమన్వయం చేస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, చొప్పదండిగౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు గుర్రం రమేష్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షులు బొడిగె నందయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మునిగాల సదీష్ల సుధాకర్ గౌడ్, పెరుమాండ్ల నారాయణ గౌడ్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, చొప్పదండి యువజన గౌడ సంఘం అధ్యక్షులు బొమ్మగాని రంజిత్, బొడిగె కొటగిరి, ప్రశాంత్, తిరుపతిగౌడ్, పలువురు గౌడ సంఘం సభ్యులు, గౌడ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

రామడుగు ప్రభాతవార్త: మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మాడుగుల రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వచ్చే ఐదేండ్లలో ప్రభుత్వం నుండి వచ్చే నిధుల ద్వారా గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేసేందుకు నిర్ణయించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి



కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కోల రమేష్, నాయకులు యండి రసూల్, పొన్నం కనుకయ్య గౌడ్, దొబ్బల ఎల్లేష్ కుమార్, బండారి మధు, తాటికొండ రాంప్రసాద్, పూదరి సంపత్, ఎద్మ దామోదర్ రెడ్డి, ఎద్మ అశోక్ రెడ్డి, ఎద్మ రాంరెడ్డి, పందుగ రాజేశం, యెగుర్ల కనుకయ్య, లింగంపల్లి నాంపెల్లి, మదుపుల వేణు, ఒద్నాల కనుకయ్య, గుండెటి శంకర్, తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

ఎమ్మెల్యే వేముల వీరేశం

రూ. 40లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**చిట్యాల రూరల్, మార్చి 10, ప్రభాతవార్త:** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, పేరేపల్లి, తాళ్ళవెల్లంల, వెంబావి గ్రామాల్లో రూ. 5లక్షల చొప్పున, వెలిమినేడు, నేరడ గ్రామాల్లో రూ. 10లక్షల చొప్పున మొత్తం రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించినన్ను సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గుండ్రాంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన రెండు అధనపు తరగతి గదులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యాంరెటీలు, ఎన్నికల హామీలన్ని తప్పకుండా అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆరు గ్యాంరెటీల్లో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ పథకం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు సరఫరా చేసే పథకాలను అమలు చేశామని, రానున్న రోజుల్లో మిగతావి అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహ్మా, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు దుబ్బ పద్మ కుమారస్వామి, దేశబోయిన స్వరూప నర్సింహ్మా, వడ్డేపల్లి లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, హెచ్ఎం వెంకట్‌రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినర్సింహ్మా, మాజీ సర్పంచ్‌లు జనగాం రవీందర్‌గౌడ్, అంతటి వెంకటేశం, అద్దెల నర్సిరెడ్డి, ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి,సామిడి మోహన్‌రెడ్డి, దేశబోయిన మల్లమ్మ పాపయ్య, ప్యాక్స్ చైర్మన్ రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ బుస్సు మధుసూదన్, గుండ్రాంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్‌గౌడ్, నాయకులు అంతటి నర్సింహ్మాగౌడ్, ఆవుల యాదయ్య, బట్టు అయిలేష్, బండ అంజయ్య, బత్తుల మల్లేష్‌గౌడ్, దోర్నాల రామచంద్రం, బండ లింగస్వామి, బండ కిష్టయ్య, కామటి లింగయ్య, గోపగోని నర్సింహ్మా, చెరుకుస్వామి, కొంపల్లి వెంకట్‌రెడ్డి, చీమల వీరేశం, రాచకొండ శ్రీనివాస్, పంతంగి రంగారావు, బొమ్మిడి సంజీవరెడ్డి, చెరుకు రామలింగం,జోగు చంద్రమౌళి, వరకాంతం అంజిరెడ్డి, కాటం గణేష్, కాటం సత్తయ్య, బుస్సు శ్రీనివాస్, గోపగోని లింగస్వామి, కాసర్ల రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబటివాగుకు సిసి రోడ్డుకొరకు స్థలపరిశీలన

కట్టంగూర్,మార్చి 10, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని హైస్కూల్ సెంటర్ నుంచి నల్లగొండకు వెళ్లే దారిలో సిసి రోడ్డు నిర్మించేందుకు గల స్థలాన్ని ఆదివారం మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయి నర్సింహ,మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్‌లు పరిశీలించారు. కాగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు ఈ సిసి రోడ్డును పరిశీలించారు. ఈ సిసి రోడ్డు నిర్మాణం పూర్తయితే కట్టంగూర్ నుంచి అంబటివాగు,రాంనగర్,నల్లగొండకు వెళ్లేందుకు ఎంతో అనువుగా ఉంటుంది. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజాలు ఈరోడ్డును సిసి రోడ్డుగా మార్చాలని, వాగుపై బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్న విషయం విదితమే. పరిశీలించిన వారిలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు మిట్టపల్లి శివ, సోమగాని రామకృష్ణగౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ నమ్ముల సత్యనారాయణ, నమ్ముల యాదయ్య, గోశిక అంజన్‌కుమార్, అయితగోని సైదులు, మాజీ విద్యాకమిటీ చైర్మన్ గుండు పరమేష్‌గౌడ్,ముక్కామల శేఖర్, యర్కల శశిధర్, రెడ్డిపల్లి స్వామి,గుండు శేఖర్,మద్దెల గణేష్,మల్లెబోయిన ప్రకాష్, మేడి విజయ్, పెద్ది బిక్షం,పులకరం శ్రీను,మల్లెబోయిన రాజశేఖర్, కాడింగు శంకర్, భూపతి మధు, మైనం అంబేద్కర్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష

-సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 380 మంది అభ్యర్థులకు 277 మంది హాజరు



**ప్రభాతవార్త సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, వసతి పొందడానికి ఆదివారం స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ప్రవేశ పరీక్ష కోసం జిల్లా వ్యాప్తంగా 380 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 277 మంది పరీక్షకు హాజరుకాగా 13 మంది గైర్హాజర్ అయినట్లు ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ చిట్టిపాక రాములు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలో మార్కుల ద్వారా వంద మంది అభ్యర్థులను, డిగ్రీ మార్కుల ఆధారంగా మారో వంద మంది అభ్యర్థులను స్టడీ సెంటర్‌లో ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు గ్రూప్ ఉద్యోగాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలకు కావలసిన శిక్షణ వసతి కల్పించనున్నట్లు వివరించారు. అనంతరం డిఎస్‌డబ్ల్యూఓ కె.లత పరీక్ష కేంద్రాన్ని పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. వారి వెంట ఎస్‌వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.వెంకటేశులు తదితరులు ఉన్నారు.

## ఇంటింటికీ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం


చింతపల్లి,10మార్చి,ప్రభాతవార్త :



చింతపల్లి మండలం బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో లాభార్ది ప్రముఖ్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లాభార్థిప్రముఖ్ గుర్రం వెంకటరమణ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లబ్దిదారుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు అనేక రూపాలలో వినియోగించుకోవడం జరిగిందన్నారు.ఎవరైతే వినియోగించుకుంటున్నారో వారివద్దకు కార్యకర్తలు వెళ్లి సంపత్ అభియాన్ అనే కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ చేరవేయాలనే ఉద్దేశంతో భారతీయ జనాతాపార్టీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి వారు ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేవిదంగా ప్రజలను చైతన్యవంతం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్‌గౌడ్,సీనియర్ నాయకులు తన్నుపాటి రామారావు, రామకృష్ణ,బొడ్డు ఆంజనేయులు,సభని శ్రీనివాస్, పున్న భీమేష్,సముద్రాల నగేష్,ధరణిపతి వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## మ్యూజియం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

నాగారం, మార్చి 10, ప్రభాతవార్త:-



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రంలో నిర్మించిన తాత్కలిక మ్యూజియం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాను గంటి నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం బౌద్ధ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రోడ్డు భనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ మరియు జిల్లా కలెక్టర్ జిల్లా ఉన్నతాధికారులు విచ్చేయనున్నట్లు తెలిపారు. మ్యూజియం ప్రారంభోత్సవం అనంతరం దేవాదాయ శాఖ కమిటి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందిన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంకట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి వీరమ్ము గట్టు లక్ష్మీ నరసింహారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా మండల వెంకన్న

కట్టంగూర్, మార్చి 10,ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మండలంలోని మునకుంట్లకు చెందిన మండల వెంకన్నను నియమిస్తూ ఆపార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా మండల వెంకన్న గతంలో బిజెపి మండలపార్టీ అధ్యక్షులుగా, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా, జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేశారు. ఈసందర్భంగా మండల వెంకన్న మాట్లాడుతూ తన మీద నమ్మకంతో నన్ను జిల్లా ఉపాధ్యక్షులు గా నియమించనందుకు జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు దిశగా పని చేస్తనన్నారు. ఈ సందర్భంగా తన నియమాకానికి సహకరించిన కేరళ రాష్ట్ర ఇన్‌చార్జి, కిసాన్‌మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు నూకల నర్సింహారెడ్డి, నూకల వెకంట్‌నారాయణరెడ్డి, నకిరెకంటి మొగులయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, మార్చి 10 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలు ప్రజ్ఞాపురం శివశంకర్ జ్యోతి దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ప్రతి నెల అమావాస్య సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాది పూజా కార్యక్రమాలు , తదుపరి భక్తులకు అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని చేపడుతున్నామని దేవస్థాన వ్యవస్థాపకులు పెందోట సోమయ్య మరియు అభివృద్ధి కమిటి సభ్యులు తెలిపారు.అనంతరం అన్నదాతలను ఆలయ కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అర్చకులు ఉత్తరపల్లి అనంతాచార్యులు, అభివృద్ధి కమిటి సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్ ఆకస్మిక మృతి

తుంగతుర్తి, మార్చి 10 ప్రభాతవార్త:



తుంగతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ (57) అనారోగ్యానికి గురై మరణించారు. ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. మృతుడి స్వగ్రామం మోతె మండలం నామవరం గ్రామానికి చెందిన వారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. ఆయన మృతి పట్ల మండల పరిషత్ అద్యక్షురాలు గుండగాని కవితరాములుగౌడ్, ఎంపీడీవో శేషకుమార్, ఎంపీవో భీమ్‌సింగ్ నాయక్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# బోరు మోటార్‌కు దించుతుండగా రైతులకు కరెంట్ షాక్

-ఒకరు మృతి, ముగ్గురికి తీవ్రగాయాలు

-బాపుసాయిపేటలో విషాదం

కోనరావుపేట,(ప్రభాతవార్త):





బోరు మోటారు మరమ్మతులో ఒకరిని బలికొన్నది. బావుసాయిపేట గ్రామంలో బోరు మోటారు దించుతున్న సమయంలో పైపులకు హైటెన్షన్‌కు తీగలకు కరెంట్ షాక్ గురైనా ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందగా, ముగ్గురికి తీవ్రగాయాలైనా ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన తిక్కల భూమయ్య తన వ్యవసాయ పొలంలోని బోరు మోటారు దించేందుకు గ్రామానికి చెందిన పంబాలా భూమయ్య, కర్నాల మహేష్, పంబాల రాజు,తుపాకుల శ్రీనివాస్ నలుగురు రైతులు వెళ్లారు. బోర మోటారు దించుతున్న క్రమంలో పైపులు పైనా ఉన్న హైటెన్షన్ తీగలకు తగిలి షాక్ కొట్టడదంతో పంబాల భూమయ్య(35) అక్కడిక్కడే మృత్యువాత పడ్డాడు. తీవ్ర గాయాలపాలైనా పంబాల రాజు, కర్నాల మహేష్,తుపాకుల శ్రీనివాస్‌లను వేములవాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య అనిత,కూతురు గౌతమి,కుమారుడు రేశ్వంత్‌లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వవిప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మృతి చెందిన పంబాల భూమయ్య కుటుంబాన్ని,చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ హాస్పటల్లో పరామర్శించారు. ప్రభుత్వం తరవున కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీవినోద్‌కుమార్,జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, తుల ఉమ, బీఆర్‌ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు మృతుని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు.



# మంథని వార్త

## రైతులకు చివరి మడి వరకు సాగు నీరు అందిస్తాం

నెల రోజుల వ్యవధిలో రెండవ సారి నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీటి విడుదల

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

గంగాధర,(ప్రభాతవార్త)...



చొప్పదండి నియోజకవర్గంలో రైతులకు చివరి మడి వరకు నీరు అందించి పంటలు కాపాడుకుంటామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్‌కు ఎల్లంపెల్లి పైపులైన్‌ద్వారా రెండవ సారి నీరు విడుదల చేయించడంతో ఆదివారం నారాయణపూర్ రిజర్వార్‌కు నీరు అందడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కరువు నేలను సిరుల సీమగా మార్చడానికి గంగాధర గడ్డపై గోదారమ్మ పరవళ్ళు తొక్కిందని అన్నారు.నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని అన్నారు.ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి అన్నదాతలు ఆందోళన చెందవద్దని రైతులను కడుపులో పెట్టుకొని ప్రభుత్వం కాపాడుకుంటుందని అన్నారు.సకాలంలో సాగు నీరు అందించినందుకు ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## మారుమూల గ్రామాల అభివృద్ధికి మంత్రి ప్రత్యేక శ్రద్ధ

- జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ సురేందర్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల అభివృద్ధికి మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కన్నాల గ్రామంలో సిసి రోడ్డు పనులను ఆయన మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు అనతి కాలంలోనే మంథని ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈజీఎస్ నిదులు నియోజకవర్గమునకు రూ. 33కోట్లు మంజూరు చేశారని ఈ నిధులతో గ్రామాల్లో సిసిరోడ్ల అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. రానున్నరోజుల్లో మంథని ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్శవేన మోహన్‌యాదవ్, తోకల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

కోనరావుపేట,(ప్రభాతవార్త):



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామ గౌడ్ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గౌడకులస్తుల సంఘంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా వెంగళ మల్లేశంగౌడ్, ఉపాధ్యక్షుడిగా విక్రుతి శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శిగా దొంతరవేణి పర్శరాములు గౌడ్, దొంతరవేణి తిరుపతిగౌడ్,విక్రుతి నాగరాజుగౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లేశంగౌడ్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపి, గౌడకులస్తుల అభివృద్ధికి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులు సాగు చేస్తున్న భూములకు నూతన పాస్ పుస్తకాలు జారీ చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 10 (ప్రభాతవార్త

రాచకొండ ప్రాంతంతో పాటు ఇతర గ్రామల్లో గిరిజన రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ భూములకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాచకొండలో గత 70 ఏళ్ల నుంచి నేటి వరకు తాత ముత్తాతల నాటి నుంచి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో భూ హక్కులను ఇవ్వకుండా వారి పట్టాలను రద్దు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో గంగదేవి సైదులు, గుంటోజు శ్రీనివాసచారి, పిట్ట రాములు, దొల జంగయ్య, గాజుల అంజయ్య, కడతాల భిక్షం, కుక్కల అంజయ్య, కోదూరు పార్వతమ్మ తదితరులున్నారు.



## ఘనంగా విమాన రథోత్సవం

బీబీనగర్, మార్చి 10 (ప్రభాతవార్త



బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి రథోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురవీధుల గుండా ఆటా పాటలతో భజనలు, కీర్తనలు, కోలాటాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ దండెం ప్రభాకర్, మాజీ సర్పంచు దేవరకొండ వేణుగోపాల్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కందడి రమణమ్మ బాల్‌రెడ్డి, కవాడపు శివారెడ్డి, టిజి జస్వంత్ సింగ్, దండం రవీందర్, గాండ్ల నగేష్, మునిగళ్ల కొండల్, శృంగారం శ్రీమన్నారాయణచార్యులు, నాయకులు మూలస్వామి, ఆకుల శ్రీనివాసులు, వెన్నెల ప్రతాప్‌రెడ్డి, వంశీగౌడ్ తదితరులున్నారు.

## రాజకీయంగా స్వర్ణకారులు ఎదగాలి

చౌటుప్పల్, మార్చి 10 (ప్రభాతవార్త



స్వర్ణ కారులు రాజకీయంగా ఎదగాలని స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్‌కుమార్ అన్నారు. జిబ్లక్‌పల్లి గ్రామ వార్డు సభ్యునిగా సేవలు అందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా ముమ్మడి నర్సింహాచారిని ఆదివారం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల బ్రహ్మాచారి, కందుకూరి కిషోర్, ముటుకుల్లోజు శ్రావణ్‌కుమార్, చొల్లేటి లక్ష్మీనారాయణ, పర్వతం వెంకటేశ్వరచారి, భిక్షమాచారి, లింగాచారి, నర్సింహాచారి, నక్కర్తి శ్రీధర్‌చారి, శేషు, మల్లికార్జునచారి, నగేష్, ప్రదీప్, కనకాచారి, శివ, మనోజ్, రాంబాబు, సతీష్ తదితరులున్నారు.

# వైభవంగా శివపార్వతుల రథోత్సవం, గ్రామోత్సవం

మేళ్లచెరువు మార్చి 10 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగే శ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర మూడవ రోజు కార్యక్రమాలలో భాగంగా పెద్దరథమునకు రథాంగపూజ, రథోత్సవం, గ్రామోత్సవం, మేళతాళ ముులతో, భజన కోలాటములతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా తొలుత శ్రీవిఘ్నేశ్వర అర్చనలు, పుణ్యాహావచనం, రక్షాబంధనం, శివపంచాక్షర జపములు, నందీశ్వరపారాయణము, గణపతి సహస్రనామ అర్చనలు, పంచసూక్త హవనము, మూలమంత్ర మూర్తిమంత్ర జపములు, మంత్రపుష్పవఠనం, సోమకుంభ అర్చనలు, మహాన్యాసపూర్వక రు ద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, నమక చమక వేద ఇతిహాస పారాయణములు, యాగశాలలో రుద్రహవనపూజలు, నిత్యపూర్ణాహుతి, పార్వతి పరమేశ్వరుల ఆరాధనలు, హారతులు, మహా నివేదన, గుడిసేవలు శాస్త్రోక్తంగా ఆచార సాంప్రదాయంగా ఘనంగా జరిగాయి. గ్రామ పురవీధుల్లో పెద్ద రథం ఊరేగింపు కార్యక్రమాలు కన్నులపండువగా సాగాయి. తెలుగు రాష్ట్రాలస్థాయి ఎద్దుల పందేలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. వ్యవసాయ రైతులు, వ్యవసాయకూలీలు, భక్తులు సుమారు లక్షమంది తిలకిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల స్థాయి మెన్ అండ్ ఉమెన్ కబడ్డీ పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. సుమారు 50వేల మంది క్రీడాభిమానులు తిలకిస్తున్నారు.తిరుమల తిరుపతి కళ్యాణ మండపంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ముమ్మరంగా సాగుతుంది. ఈ కార్యక్రమాలలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ మహేంద్రకుమార్,





డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సిఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేష్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ పోలేని జ్యోతి, ఆర్టీసి డిఎం శ్రీహర్ష, కార్యనిర్వహణ అధికా రి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ ఛైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ధర్మకర్తలు ఒరుగంటి నర్సింహారావు, శ్రీనివాసరావు, పద్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, గణేష్, గోవిందరెడ్డి, నారాయణరెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, శంభయ్య, వెంకటేశ్వర్లు, చినబాబు, చందర్‌రావు, శంకర్‌తోపాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, జాతర కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 10 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ న వీ న్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయ ణచా ర్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిభాయి పూలే వర్ధంతి

నేరేడుచర్లటౌన్ మార్చి 10 ప్రభాతవార్త



విప్లవ జ్యోతి సావిత్రిభాయి పూలే వర్ధంతిని నేరేడుచర్లలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ ధూళిపాల ధనుంజయనాయుడు మాట్లాడుతూ ఆడ పిల్లల చదువుకోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్యమూర్తి అని, సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అట్టడుగు వర్గాలకు, మహిళలకు చదువు సంపదలాంటిదని భావించి మురికి వాడలలో ఉండే బాలికలను సమీకరించి, ఆనాటి ఛాందస సాంప్రదాయాలను ఎదిరించి, విధి నిర్వహణలో ఎన్ని అవమానాలు ఎదురైనా భరించి మొక్కవోని దీక్షతో ముందుకు సాగి కేవలం 4సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతాలలో 20కిపైగా పాఠశాలలు స్థాపించి, తన జీవితకాలంలో 52 బాలిక పాఠశాలలు ఏర్పాటుచేసిన ఘనత సావిత్రిభాయి పూలేదని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య, ఇంజమూరి వెంకటయ్య, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, గిరిజన సంఘం నాయకులు పాండునాయక్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్మరాజు వెంకట్,బిసి సంఘం సీనియర్ నాయకులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, నందిపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ లేక ఇక్కట్లు

నేరేడుచర్లటౌన్ మార్చి 10 ప్రభాతవార్త

నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ లేక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఇక ్కట్లకు గురవుతున్నారు. జూనియర్ కళాశాలకు ముందు భాగాన మాత్రమే ప్రహరీ గోడ ఉండి వెనుక భాగం, తూర్పువైపు ప్రహరీగోడ లేకపోవడంతో కంపచెట్లు, పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా అస్తవ్యస్తంగా ఉంది. ప్రహరీ గోడ లేకపోవడంతో పాములు, తేళ్లు, విషపురుగులు కళాశాల ఆవరణలో ప్రవేశించే అవకాశం ఉంది. అంతేగాకుండా నేరేడుచర్ల పట్టణం శివారుప్రాంతంలో ఉండటం వలన పలువురు అసాంఘిక కార్యకలాపాలకు కూడా పాల్పడే అవకాశం ఉంది. కళాశాల తరగతి గదులకు, కళాశాలలోని పరికరాలకు రక్షణ లేకుండా పోయింది. ప్రభుత్వం విద్యా వ్యవస్థకు ప్రాధాన్యతనిస్తున్నందున విద్యాసంస్థలకు కావల్సింది మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు హుజూర్‌నగర్ శాసనసభ్యులు, రాష్ట్ర పౌరసరఫరాల,



నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకు వచ్చి కళాశాలకు రెండు వైపులా ప్రహరీగోడ నిర్మించడానికి కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# పెంచికల్‌దిన్నెలో రూ.10 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

నేరేడుచర్లటౌన్ మార్చి 10 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె గ్రామంలో రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ మంత్రి, హుజూర్‌నగర్ శాసనసభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.10 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ఆదివారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డితో కలిసి జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, నేరేడుచర్ల మున్సిపాల్టీ ఛైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వీరమాచినేని కృష్ణయ్య, చలసాని శ్రీనివాస్, కొణిజేటి జ్యోతిబాబు, వల్లంచర్లకృష్ణయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు



ఊట్కూరి భార్గవ్, సైదులు, మండల ఉపాధ్యక్షులు సిద్దపంగ రామకృష్ణ, పెంచికల్‌దిన్నె గ్రామశాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు, మండల ఉపాధ్యక్షులు పెండెం హరిబాబు, గ్రామ ఉపసర్పంచ్ ఎల్లబోయిన వెంకటి, నాయకులు పోరువల్లి శ్రీను, సిరికొండ రామకృష్ణ, వల్లంచెట్ల వెంకటేశ్వరరావు, కట్ట సుధాకర్, పగిడి సంపత్, పెండెం సైదులు, సిద్దపంగ సైదులు, నాయిని సైదులు, వల్దాస్ సునీల్, గుడుగుంట్ల లింగయ్య, కృష్ణచారి, బత్తిని సుధాకర్, ఎడవెల్లి నరేష్, మచ్చ శ్రీను, మండల నాగరాజు, భూతం సతీష్, చిల్లేపల్లి మాజీ సర్పంచ్ కొడిదె మనోజ్, ఎడవెల్లి వెంకటనర్సు, కందుల చిన్న రవి, కందుల రవి తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం అధ్యక్షునిగాహనుమంతు

తిరుమలగిరి, మార్చి 10, ప్రభాతవార్త:-



తిరుమలగిరి మున్సి పాలిటిలోని యాదవ సంఘం అధ్యక్షునిగా చిర్రబోయిన హను మంతులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు కార్య క్రమంలో పట్టణంలోని యాదవులందరూ కలిసి ముకుమ్మడిగా ఏకాభిప్రాయంతో అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది. తిరుమలగిరి పట్టణ అధ్యక్షునిగా చిర్రబోయిన హనుమంతు ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షుడిగా బేతు లింగయ్య ప్రధాన కార్యదర్శిగా వేల్పుల స్వామి సహా కార్యదర్శిగా కొమ్ము మధు కోశాధికారిగా ఎనుగుల శ్రీనివాసులు ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలోని పట్టణం యాదవ సంఘం నాయకులు కుల పెద్దలు మరియు పాల్గొన్నారు.

# రమణీయంగా దుబ్బరాజన్న రథోత్సవం

**దుబ్బరాజన్న క్షేత్రంలో మిన్నంటిన బ్రహ్మోత్సవ వైభవం**

**పెంబట్లలో ప్రతిధ్వనించిన ఓంకార నాదం**

**ముక్కంటి దర్శనానికి భక్తకోటి కదిలి రాగా ఇలా కైలాసం పులకించింది**





**సారంగాపూర్,ప్రభాతవార్త :** అశేష భక్తజనం ఓం నమ శివాయ అంటూ పంచాక్షరి ప్రణవనాదం చేస్తుండగా దుబ్బరాజన్న క్షేత్రంలో పార్వతీ పరమేశ్వరులు రథంపై భక్తులకు దర్శనమిచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మండలంలోని పెంబట్ల-కోనాపూర్ గ్రామంలో ఆదివారం దుబ్బరాజేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా సాగింది. 2 లక్షలకుపైగా భక్తులు వేడుకలను వీక్షించి ఆది దంపతులను నీరాజనం సమర్పించారు.

**రథోత్సవం సందర్బంగా పోటెత్తిన భక్తజన సంద్రం....** దుబ్బరాజన్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చివరి రోజు కావడంతో ఆలయం విశేష భక్తు జనుల మధ్య ఆలయం కిక్కిరిసిపోయింది. గండ దీపం, గజాశూలం, కోడెమొక్కులు, బెల్లం ముక్కలు, తదితర పూజలు భక్తులు నిర్వహించారు. దుబ్బరాజన్న రథోత్సవం దుబ్బరాజన్న రథోత్సవం అంబరాన్ని అంటింది. ఉదయం రథోత్సవాన్ని వివిధ రకాల పూలమాలలతో పసుపు కొమ్ములతో మొక్కజొన్న కర్రలతో గుమ్మడి కాయలతో స్వామివారిని అలంకరించారు. రథం ముందు బలిహరణ, నవగ్రహ బంధన, దిష్టికుంభం, తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆది దంపతుల మూర్తులను రథంపై కూర్చోబెట్టి అశేష భక్తజనం మధ్య ముందు కదిలించారు. ఈ సమయంలో దుబ్బరాజన్న క్షేత్రం ఓ నమ శివాయ అంటూ పంచాక్షరి ప్రణవ నాదంతో మారం మ్రోగింది. వ్రతం ఆలయం ముందు నుండి బయలుదేరి ఆలయం చుట్టూ శోభాయానంతో నిర్వహించారు. దీనిని అశేష భక్తజనం ఆలయం చుట్టూ ఉండి వీక్షించారు. రథాన్ని తిరిగి ఆలయంలోకి తీసుకువచ్చారు. రథం ముందు కదలడానికి గతి బంధువు చర్యలు భక్తులు ఇబ్బంది కలగకుండా పోలీసులు, డిఎస్పీ రఘుచందర్, సిఐ ఆరిఫ్, అలీఖాన్, ఎస్సై తిరుపతిలు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఆలయం లోపలికి రథాన్ని తీసుకువచ్చేటప్పుడు జనం మధ్య కొంచెం సేపు తోపులాట జరిగింది. భక్తులు రథంపై కొబ్బరికాయలు కొట్టడానికి భక్తులు రథం దగ్గరికి రావడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో కిక్కిరిసిన జనంతో ఆలయం బయటకు వెళ్లడానికి లోపల రావడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భక్తులు ప్రత్యేక వేష ధారణలతో పోతురాజు నృత్యాలతో భక్తులన అలరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వడ్లూరి అనూష, వ్యవస్థాఫక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య, తహశీల్దార్ రమేష్, ఎస్సై తిరుపతి, జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి, మాజీ సర్పంచులు ఆకుల జమున రాజిరెడ్డి, బొడ్డుపల్లి రాజన్న, రమేష్, ఆలయ అధికారులు రవి, రజినీకాంత్, శివ, ఆలయ ధర్మకర్తలు రామచంద్రరెడ్డి, రంగు శంకర్, కిష్టయ్య, రవి, శేఖర్, గంగమ్మ, గంగయ్య, పోచయ్య, శ్రీనివాస్, మాతలాపురం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- మానసికోల్లాసానికి తప్పనిసరి - దినచర్యలో ఒక భాగం చేసుకోండి**

**- ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** వ్యాయామంతోనే మానసికోల్లాసంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, దీనిపై అందరూ ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. వ్యాయామాన్ని దినచర్యలో ఒక భాగం చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని మానేరు డ్యాంపై 5కే రన్, వాకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా హాజరై 5కే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండాలంటే ప్రతి రోజూ శారీరక వ్యాయామాన్ని చేయాలని సూచించారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు. బాధ్యతలు, పని ఒత్తిడి ఎక్కువ ఉండడం వల్ల మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఒత్తిడి, మానసిక సమస్యల నుంచి బయటపడాలంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. ఫిట్నెస్‌పై కరీంనగర్ ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో అవగాహన కల్పించేందుకు కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్టు అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మార్కెటింగ్ శాఖ అధికారి పద్మావతి మాట్లాడుతూ.. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలనే ఉద్దేశంతో 5కే రన్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్‌లో సభ్యులుగా ఉన్న మహిళలు తమ దినచర్యలో సైక్లింగ్, రన్నింగ్, వాకింగ్ బాగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ప్రతినిధులు మంచినీరు, స్నాక్స్ అందజేశారు. సైక్లింగ్‌లో రాణిస్తున్న మహిళా సభ్యులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జెండా ఊపి 5కే రన్‌ను ప్రారంభించారు. వాకర్స్, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. వారితో కలిసి కలెక్టర్ దాదాపు మూడు కిలోమీటర్లు రన్నింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి పద్మావతి, కరీంనగర్ రన్నర్స్ అండ్ సైకిలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు పసుల మహేష్, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత, వనన టౌన్ సీఐ సరిలాల్, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ స్వరూపారాణి, రన్నర్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు విమల, హేమ భట్, స్వప్న, గాయత్రి, గీతిక, కావ్య, ఉషా ఖండాల్, రవీందర్, శివ, రోహిత్, సంతోష్, శేఖర్, కిరణ్, అజయ్ ఖండాల్, అఖిల్, పరుశరాం, గులాబ్ సింగ్ చౌహాన్, శ్రీనివాస్, సాయి త-తరులు పాల్గొన్నారు.

# గ్రూపులు విడనాడి కలిసికట్టుగా పని చేయాలి

**- మాజీ ఎంపీ వినోద్ కుమార్**

**చందుర్తి, ప్రభాతవార్త:** గ్రూప్ రాజకీయాలు విడనాడి పార్లమెంట్ ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేయాలని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య నివాసంలో జరిగిన శుభ కార్యంలో పాల్గొన్న అనంతరం సెస్ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకులతో మాట మంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్‌మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో గ్రూపు రాజకీయాలు విడనాడి కష్టపడి పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు. ఈ నెల 12వ తేదీన జరిగే కెసిఆర్ బహిరంగ సభకు చందుర్తి మండలం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని అన్నారు. కిష్టంపేట మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ కార్యకర్తలను పట్టించుకునే వారే లేరని, క్యాడర్‌ను సమన్వయంచేయకపోవడంతో గ్రామాల్లో కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సమన్వయం లేకపోవడంతో ఇటీవల జరిగిన నల్గొండ బహిరంగ సభకు వచ్చిన బస్సు వెనక్కి వెళ్లడం జరిగిందని అన్నారు. చందుర్తి సింగల్ విండో చైర్మన్ అవిశ్వాసానికి అధిష్టానం సహకరించకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయని చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, వినోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా మండల నాయకులను సమన్వయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.



# పార్లమెంటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి



**- రామగుండం సీపీ శ్రీనివాస్‌లు**

**మంథని - ప్రభాతవార్త:** నేరాలను అదుపు చేయటానికి పోలీసుశాఖ ప్రత్యేక చర్యలను చేపట్టుతుందని అదేవిధంగా రాబోయే పార్లమెంటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిస్తు ప్రజలుస్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖ కృషిచేస్తుందని రామగుండం సీపి శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మంథని పోలీసు స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బందతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీసుస్టేషన్ రికార్డులను పరిశీలించారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు నేరాలను అదుపు చేయటానికి ప్రత్యేక చర్యలు చేపట్టుతుందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావర్ణంలో జరిగే విధంగా ప్రతి ఒక్కరు సహాకరించాలన్నారు. పోలిటికల్ వైలెన్స్ దాడులు, లా అండ్ ఆర్డర్ సమస్య గోడవలు సృష్ట్ించే వారి పట్ల ప్రత్యేక నిఘా పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా పాల్పడుతూ చట్ట వ్యతిరేకమైన చర్యలు చేసే వారిపైన చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, మంథని సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై వెంకటకృష్ణతో పాటు సిబ్బంది ఉన్నారు.

# నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు



**- పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాసులు**

**రామగిరి-ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికలలో ప్రజలు శాంతియుతంగా వ్యవహరించి తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాసులు అన్నారు. ఆదివారం నాడు రామగిరి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఏసీపి ఎం రమేష్, సీఐ వెంకటేశ్వర్లు మొక్కను అందించి ఆహ్వానం పలికారు, అనంతరం సీపి ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నయా అని తెలుసుకన్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోళిక పరిస్థితులు, ప్రాజెక్ట్‌లు ముఖ్యమైన ప్రదేశాలు, గ్రామపంచాయతీలు, ఆమ్లెట్ గ్రామాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే వాటిని ఏవిధంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్సై కృష్ణ, రామగిరి ఎస్సై కాటారపు సందీప్ కుమార్ లు ఉన్నారు.

